VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 24-06-2023 సంపుటి : 04 సంచిక : 259 పేజీలు : 8 వెల : రూ 3-00

## నర్సాపురం గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



ఆళ్ళగడ్డ ప్రతినిధి జూన్ 23 విభారె న్యూస్ :- రుద్రవరం మండలంలోని నర్సాపురం గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి కొండయ్య ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొన సాగుతున్నాయి. ఈ సందర్భంగా కార్యదర్శి కొండయ్య మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ కాలువలలో పూడికతీత, ఈగలు దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ ను స్ప్రే జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఓబయ్య,ంఔఓ లు పాల్గొన్నారు.

# భారత్-అమెరికా డీఎన్ఎలోనే ప్రజాస్వామ్యం: మోడీ

న్యూయార్క్: ఉగ్రవాదం ఇప్పటికి ప్రమాదకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. అమెరికా చట్టసభ కాంగ్రెస్‌లో చారిత్రాత్మకంగా గంట పాటు ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగం చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వాళ్లపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది యుద్ధాల యుగం కాదని మరోసారి చెబుతున్నానని, రక్షణ దిగుమతుల్లో భారత్‌కు అమెరికా కీలక భాగస్వామి అని ప్రశంసించారు. భారత్ పెద్దగా ఎదగడమే కాకుండా వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. భారత దేశం అభివృద్ధి చెందితే ప్రపంచం అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. మోడీ ప్రసంగిస్తుండగా ఆద్యంతం చప్పట్లతో సభ మార్మోగిందన్నారు. మోడీ?. మోడీ? అంటూ అమెరికా కాంగ్రెస్ సభ్యులు నినదించారు. అమెరికా-బైడెన్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. భారత్-అమెరికా సంబంధాల్లో ముఖ్యమైన రోజు అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. భారత్‌కు అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని ప్రశంసించారు. వాణిజ్య సమస్యలు పరిష్కరించుకోవాలని నిర్ణయించామని, బెంగళూరు, అహ్మదాబాద్‌లో కాన్సులేట్ల ప్రారంభానికి నిర్ణయం తీసుకున్నామని, భారత్-అమెరికా మధ్య వాణిజ్య సహకారం విస్తరిస్తోందన్నారు. ఉగ్రవాదానికి



వ్యతిరేకంగా భారత్-అమెరికా ఉమ్మడి పోరాటం చేస్తుందని ప్రశంసించారు. జనరల్ ఎలక్ట్రిక్, హెచ్ఎఎల్ మధ్య ఒప్పందం చారిత్రాత్మకమన్నారు. ఇరుదేశాల భాగస్వామ్యానికి సుస్థిరత అభివృద్ధి కేంద్రంగా ఉందన్నారు. ప్రపంచ శాంతి కోసం భారత్-అమెరికా కలిసి పని చేస్తాయని మోడీ కొనియాడారు. సియాటెల్‌లో కొత్త కాన్సులేట్ ప్రారంభిస్తామని, భారత్-అమెరికా భాగస్వామ్యంలో సరికొత్త అధ్యాయం చేపడుతున్నామని, ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపునకు భారత్ ఒత్తిడి చేస్తోందని, భారత్-అమెరికా డిఎన్ఎలోనే ప్రజాస్వామ్యం ఉందని మోడీ స్పష్టం చేశారు. భారత్‌లో వివక్షకు తావులేదని, కృత్రిమ మేథస్సు, సెమీ కండక్టర్ అంశాలే ప్రధానంగా చర్చలు జరుపుతున్నామన్నారు. జి-20 హామీలను నిలబెట్టుకున్న ఏకైక దేశం భారత్ అని ప్రశంసించారు. హరిత హైడ్రోజన్ కేంద్రంగా భారత్ అవతరించనుందన్నారు.

# జగనన్న సురక్ష బృందాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ లబ్ది



**- - -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్**

నంద్యాల మా ప్రతినిధి జూన్ 23 విభారె న్యూస్ :-సంక్షేమ పథకాలకు అర్హులై వుండి ఏ ఒక్కరూ లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదన్న ప్రధాన లక్ష్యంతో, ఏ చిన్న సమస్య వున్నా పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 'జగనన్న సురక్ష' ప్రథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా లాంఛనంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో నెలరోజుల పాటు నిర్వహించే కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నుంచి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తో పాటు జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి, ఎమ్మెల్సీ ఇసాక్ భాషా, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మార్క్ఫెడ్ చైర్మన్ పి.పి. నాగిరెడ్డి, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, డిఆర్ఓ పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు లాంఛన కార్యక్రమాన్ని వీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్హులైన ఏ ఒక్కరూ లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదన్న తపన తాపత్రయంతో ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్న పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందన్నారు. గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో నెల రోజులపాటు నిర్వహించే క్యాంపులలో అక్కడికక్కడే పథకాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోబోతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే అవసరమైన వారికి అవసరమైన సర్టిఫికెట్లు (జనన, మరణ, కుల, సీసీఆర్సీ, రేషన్ కార్డు డివిజున్, హౌస్ హోల్డ్ డివిజన్, ఇన్‌కమ్ మొదలైన 11 రకాలు ధ్రువీకరణపత్రాలు) అవసరమైతే సర్వీస్ ఫీజు లేకుండా అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా... లంచాలకు, మివక్షకు తావులేకుండా.. నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. దేుశంలో ఎక్కడాలేని విధంగా ప్రతి ఇంటికీ వెళ్లి సుమస్యలేమైనా ఉంటే తెలుసుకుని పరిష్కారం చూపించే దిశగా చేస్తున్న వినూత్న కార్యక్రమంలో జిల్లాలోని అందరు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో, బాధ్యతతో విజయవంతం చేయాలని కోరారు. జగనన్న సురక్ష పథకం నిర్వహణ ఇలావలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, జగనన్న మీద, జగనన్న ప్రభుత్వం మీద ప్రేమ, అభిమానం ఉన్న ఉత్సాహవంతులతో కూడిన టీమ్ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటినీ సందర్శిస్తుంది. అర్హులై ఉండి ఎక్కడైనా లబ్ధి అందని వారుంటే వారిని గుర్తించి సమస్య పరిష్కారానికి కావల్సిన పత్రాలు సేకరిస్తారు. వారికేమైనా కుల, ఆదాయ, జనన మొదలైన సర్టిఫికెట్లు అవసరమైతే వాటికి అవసరమైన పత్రాలను తీసుకుని దరఖాస్తులను దగ్గరుండి పూర్తిచేస్తారు. సంతృప్త స్థాయిలో సమస్యలకు పరిష్కారం అందేలాప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను సచివాలయానికి తీసుకెళ్లి వాటిని అక్కడ సమర్పించి, టోకెన్ నంబర్, సర్వీస్ రిక్వెస్ట్ నంబరు తీసుకుని వాటిని తిరిగి ఇంటి వద్దకే వెళ్లి అందజేస్తారు. ఈ క్యాంపులు ఎప్పుడు, ఎక్కడ నిర్వహిస్తారో ముందుగానే తెలియజేస్తారు. ఆ రోజు దగ్గరుండి క్యాంపు వద్దకు తీసుకెళ్తారు. సమస్య పరిష్కారమయ్యేలా పర్యవేక్షణ చేస్తారు. జులై 1వ తేదీ నుండి క్యాంపుల నిర్వహణ...మండల స్థాయి అధికారులైన తహశీల్దార్, ఈఓపీఆర్డీ ఒక టీమ్ కాగా.. ఎంపీడీఓ, డిప్యూటీ తహశీల్దార్ రెండో టీమ్‌గా ఏర్పడి సచివాలయంలో ఒకరోజు పూర్తిగా గడిపేలా చూస్తారు. జూలై 1 నుంచి ప్రతి సచివాలయంలో క్యాంపు నిర్వహించి అక్కడికక్కడే పథకాల సమస్యలను పరిష్కరించడంతోపాటు సేవా చార్జీలు లేకుండానే అవసరమైన సర్టిఫికెట్లను అందిస్తారు. 1902 హెల్ప్ డెస్క్ ద్వారా సేవలువలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు.. ఇళ్లను సందర్శించినప్పుడు ఇంటి యజమాని ఇంటివద్ద లేకపోయినప్పటికీ వారికి సమీపంలో క్యాంపు జరిగే రోజు నేరుగా అక్కడకు వెళ్లినట్లయితే వలంటీర్లతో కూడిన ఈ టీమ్ '1902' హెల్ప్‌డెస్క్ ద్వారా అవసరమైన సహాయం అందిస్తుంది. ఇక గ్రామంలో.. సచివాలయ పరిధిలో ఏ రోజు ఈ కార్యక్రమం జరుగుతుందో తెలుసుకోవాలంటే టోల్ ఫ్రీ నంబర్ '1902' కి కాల్ చేయాలి. వెబ్‌సైట్‌ను సందర్శించాలని కలెక్టర్ వివరించారు

# సురక్ష - కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం జగన్ !



విజయవాడ, జూన్ 23, (న్యూస్ పల్స్) రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం గతంలో ఉద్యమాలు జరిగేవి కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని సీఎం జనగ్ తెలిపారు. ఏపీలో అవినీతిరహిత పాలనే లక్ష్యం. లబ్ధిదారులకు పథకాలు అందడమే జగనన్న సురక్ష లక్ష్యం అని స్పష్టం చేశారు. జగనన్న సురక్ష పేరుతో కార్యక్రమాన్ని సీఎం జగన్ ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందాల్నారు. రాష్ట్రంలో 600రకాల పౌరసేవలు అందిస్తున్నామని.. వివక్షకు తాఉలేకుండా పౌరసేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలనే సదుద్దేశంతోనే జగనన్న సురక్ష తీసుకొచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ సేలు అర్హులందరికీ అందాలన్నారు. వివిధ కారణాలతో మిగిలిన లబ్ధిదారులకు మంచి చేయడమే సురక్ష తీసుకొచ్చామని... అర్హత ఉండి కూడా.. చిన్నచిన్న కారణాల వల్ల మిగిలిపోయిన వాళ్లకు లబ్ధి చేకూరుస్తామని ఈ సందర్భంగా జగన్ తెలిపారు. నవరత్నాల ద్వారా రూ.2 లక్షల 16వేల కోట్లు అందించాం. నేరుగా బటన్ నొక్కి అక్కాచెల్లెమ్మల ఖాతాల్లో నగదు జమ చేశామని తెలిపారు. పేదవాడికి మంచి జరగాలన్నదే ప్రభుత్వ సంకల్పమని.. పేదల పట్ల ప్రేమ చూపిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనన్నారు. ఈ నాలుగేళ్లలో గ్రామస్వరాజ్యం తీసుకొచ్చాం. అవినీతి రహిత పాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు సీఎం జగన్ స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాల్లో నెలరోజులపాటు 'జగనన్నకి చెబుదాం' కార్యక్రమానికి కొనసాగింపుగా.. జగనన్న సురక్ష కార్యక్రమం జరగనుంది. ప్రతీ సచివాలయంలోనూ క్యాంప్ నిర్వహించేలా ఏర్పాటు చేశారు. దీనికోసం 1902 హెల్ప్‌డెస్క్ కూడా ఏర్పాటు చేశారు. సమస్యలేవైనా ఉంటే ఈ నెంబర్‌కు డయల్ చేయెుచ్చు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారథులు ఒక టీమ్‌గా ఏర్పడి వారం రోజుల పాటు రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధి అందని వారిని గుర్తించి సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తారని సీఎం జగన్ పేర్కొన్నారు. 'సచివాలయాలకు వెళ్లి సర్వీస్ నెంబర్ రిజిస్టర్ చేసి టోకెన్ తీసుకుని తిరిగి ఆయా కుటుంబాలకు అందిస్తారు. సచివాలయాల పరిధిలో ఎప్పుడు క్యాంపులు పెడతారో వారికి చెప్పి ఆరోజు వారిని క్యాంపులకు తీసుకొచ్చి సమస్య పరిష్కరించేలా చూస్తారు. మండల స్థాయి అధికారులతో కూడా బృందాలు ఒక రోజంతా సచివాలయాల్లోనే ఉండి సమస్యలను పరిష్కరిస్తారు ప్రతి మండలంలో ప్రతి రోజూ 2 సచివాలయాలు కవర్ అవుతాయి. జూలై 1వ తేదీ నుంచి కూడా ఈ క్యాంపులను నిర్వహిస్తారు. ఎలాంటి చార్జీలు లేకుండానే ఈసేవలు అందిస్తారు. 26 జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులను పర్యవేక్షక అధికారులుగా నియమించారు. అన్ని క్యాంపుల్లో కూడా సేవలు అందుతన్న తీరుపై తనిఖీలు చేస్తారు. ఈ కార్యక్రమం జరుగుతున్న తీరుపై జిల్లా కలెక్టర్లు రోజువారీ సమీక్షలు చేస్తారు. వారానికి ఒకరోజు సీఎంఓ, చీఫ్ సెక్రటరీలు మానిటరింగ్ చేస్తారు. సచివాలయాల్లో క్యాంపులో నిర్వహించేటప్పుడు సదుపాయాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. క్యాంపులు జరుగుతున్నప్రుడు కచ్చితంగా ఎమ్మెల్యేలు సందర్శించాలని సీఎం జగన్ ఆదేశించారు.

## పశు బీమా పథకం పై పాడి రైతులకు అవగాహన సదస్సు

ఆళ్ళగడ్డ ప్రతినిధి జూన్ 23 విభారె న్యూస్ :-ఆళ్లగడ్డ మండలంలోని పాతకందుకూరు రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం పశు భీమా పథకం పై పశుసంవర్ధక శాఖ అధికారులు పాడి రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పశువుల బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కొండా రెడ్డి ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకళ సిబ్బంది ప్రశాంత్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఫైర్ మెన్ మృతి

**మృతి చెందిన ఫైర్ మెన్ సంజీవరాయుడు**



ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ : ఆళ్లగడ్డ నంద్యాల జాతీయ రహదారి బత్తలూరు నల్లగట్ల గ్రామాల మధ్య శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో పగడాల సంజీవ రాయుడు (42) మృతి చెందాడని రూరల్ పోలీసులు తెలిపారు. వివరాల్లోకెళ్తే నంద్యాల అగ్నిమాపక శాఖలో ఫైర్ మెన్ గా పనిచేస్తున్న పగడాల సంజీవ రాయుడు తెల్లవారుజామున మోటర్ సైకిల్ పై ఆళ్లగడ్డకు వస్తుండగా బత్తలూరు నల్లగట్ల మధ్య గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తాం..



ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 23 విభారె న్యూస్ :- కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి శంసుల్ హక్, ఆళ్లగడ్డ మండల అధ్యక్షుడు బరగొడ్ల హుస్సేన్ భాషాలు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తాము చేసిన సేవలను గుర్తించి ఆళ్లగడ్డ అసెంబ్లీ కోఆర్డినేటర్లగా నియమించడం పట్ల వారు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. తాము ప్రారంభంలో కార్యకర్త స్థాయి నుండి పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తున్న తమకు పార్టీలో ఒక కేడర్ మరియు మంచి గుర్తింపు ఇచ్చి ప్రోత్సహించడం ఎంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. కష్టపడే మనస్తత్వం, పార్టీ పట్ల అంకితభావం ఉండేవారికి కాంగ్రెస్ పార్టీలో ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని పిసిసి ప్రెసిడెంట్ ప్రకటించడం పట్ల మా బాధ్యతలు మరింత పెరిగాయని వారు పేర్కొన్నారు. రానున్న ఎన్నికలలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని అందుకోసం తమ వంతు కృషి చేస్తామని వారు వివరించారు. అలాగే రాష్ట్రంలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.. కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకి, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలికి, నంద్యాల డిసిసి అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ కు, పార్టీ నాయకులకు, పెద్దలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

# సంపాదకీయం

శనివారం 24-06-2023

## నిరుద్యోగానికి పరిష్కారం ఎప్పుడు...

ప్రపంచంలో ఆర్థిక మాంద్యంలో ఉంది. ఉద్యోగ కల్పనలో ఇండియా, చైనా, కెనడా లాంటి దేశాలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటాయి. పాలక విధానాలు కార్పొరేట్ల కొమ్ముకాస్తున్నాయ. పేదల స్థితిని, నిరుద్యోగాన్ని, సామాన్యుల కొనుగోలు శక్తిని పట్టించుకోడం లేదు.. ఉపాధి, జీవితాలలో చైనా యువత నిరాశల్లో మునిగి ఉంది. పెరుగుతున్న నిరుద్యోగం, పరిశ్రమల మూసివేతలు, ఉద్యోగుల తొలగింపులతో, కరోనాతో దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థ అనిశ్చితతో సవాళ్లను ఎదుర్కొంటోంది, సతమతమవుతోంది. 2022 సెప్టెంబర్‌లో టిక్ టాక్‌తో సంభవించిన నిశ్శబ్ద నిష్క్రమణలో ఈ మనస్తత్వ మూలాలు ఉన్నాయి. 16–20 ఏళ్ల యువత నిరుద్యోగం 20 శాతానికి పెరిగిందని, 2021లో ఇది 16.2% నగరాలలో ఈ వయసు ఉద్యోగులు 5.4 శాతమని, నగర వాసుల సగటు మాసిక ఆదాయం రూ.48 వేలని 2022 ఆగస్టు అధికారిక సర్వే తెలిపింది. ఫిబ్రవరి 2023లో 16– 24 ఏళ్ల నిరుద్యోగులు 18.1 శాతం. కొన్ని కంపెనీలు 996 శ్రమ సంస్కృతిని అమలు చేస్తున్నాయి. ఉద్యోగ వయో పరిమితిని 35 ఏళ్లు చేయాలని, పెరుగుతున్న వృద్ధ జనాభాకు అనుగుణంగా పదవీ విరమణ వయసును పెంచాలని చైనా నిర్ణయించింది. చైనా ప్రభుత్వం విధించిన నియామక వయో పరిమితితో చైనా ఉద్యోగ సంతలో 35 ఏళ్ల యువత సంక్షోభంలో పడింది. ఇబ్బందులను ఎదుర్కొంటోంది. అనేక సంస్థలు యువ ఉద్యోగులను ఇష్టపడతాయి. యువకుల తక్కువ ఆరోగ్య నిర్వహణ ఖర్చులు, అపరిమిత శక్తి సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకొని కంపెనీలు వారిని ఉద్యోగాలలో నియమించుకోడం సమంజసమే. ఏది ఏమైనా ఈ వయో పరిమితి అనుభవ శ్రామిక శక్తి వృథాకు దారి తీస్తుంది. అసమతుల్య శ్రామిక నిర్మాణం ఏర్పడుతుంది. ప్రభుత్వాలు ఉద్యోగాలను కల్పించకపోతే? కుచించుకుపోతున్న శ్రామిక శక్తి, పెద్ద వయసు వ్యక్తులు శ్రామిక వ్యవస్థలో ఉన్న నేపథ్యం లో 35 ఏళ్ల ఉద్యోగ వయో పరిమితి, అధిక పదవీవిరమణ వయసు ఆశించిన, అవసరమయిన ప్రజాప్రయోజనాలను చేకూర్చవు. వాణిజ్య సంస్థల వయసు పక్షపాతం, పెద్ద వయసు ఉద్యోగ దరఖాస్తుదారుల తిరస్కరణలనువెంటనే తప్పనిసరిగా నిలిపివేయాలి. విమానయాన సేవకులు, నర్సులు, భవన నిర్మాణ కార్మికులు వంటి కొన్ని ఉద్యోగాలు మినహా, వయసు, అందం, ఆహార్యం, ఇతర అంశాలకు బదులుగా పని సామర్థ్యం, అర్హత, యోగ్యతల ఆధారంగా ఉద్యోగ దరఖాస్తుదారులను కంపెనీలు అంచనావేయాలి. 35 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్న ఉద్యోగ అభ్యర్థులు ఎక్కువ అనుభవజ్ఞులు. పెద్ద వయసులో ఉద్యోగం కోసం లేదా ఉద్యోగం మారడానికి ప్రయత్నించడం వలన వృత్తి సవాళ్ళను దీటుగా ఎదుర్కొంటారు. యువ దరఖాస్తుదారులు చేయలేని విధంగా సంస్థల పోటీతత్వాన్ని నిర్మించి పెంపొందించడంలో వారు సాయపడగలరు. ఇది ప్రారంభ కార్మిక వ్యయం కంటే అనేక రెట్లు విలువైనది. దీర్ఘకాల అభివృద్ధి దృష్ట్యా నిర్దేశించిన సున్నితమయిన గుడ్డి పరిమితులను తొలగించడం ద్వారా కంపెనీలు ప్రయోజనం పొందగలవు. అంతేకాక కార్యాలయంలో వయసు ఆధార వివక్షను నిషేధించడానికి శాసనపరమైన చర్యలను ప్రవేశపెట్టాలి. ప్రస్తుతం చైనా కార్మిక చట్టంలో అలాంటి నిబంధన లేకపోవడం వల్ల పెద్ద వయసు కార్మికుల పట్ల కంపెనీల పక్షపాతం ఏర్పడింది. వారి ప్రయోజనాలను మరింత మెరుగ్గా పరిరక్షించేందుకు చట్టాలు, నియమాలను మెరుగుపర్చాలి. ప్రజలకు కూడా వయసు సంక్షోభం గురించి స్పష్టమైన అవగాహన ఉండాలి. ఉద్యోగ సంతల అవసరాలకు అనుగుణంగా వారు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలి. ఇవి వాస్తవాలు మాత్రమే కాదు, కష్టమయిన పోరాటాలు కూడా. వయసు పట్ల పక్షపాతాన్ని వదిలించుకోడం యజమానులకు, ఉద్యోగులకు మాత్రమే కాక, వృద్ధాప్య వ్యతిరేక పోరాటంలో, ఆధునీకరణ మార్గంలో దేశానికి కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ పరిష్కారాలను వెంటనే ఆచరణలో పెట్టాలి. 1928 –39ల మధ్య ప్రపంచం తీవ్ర ఆర్థిక మాంద్యంలో చిక్కుకుంది. అమెరికా, ఇంగ్లండ్ లాంటి పెట్టుబడిదారీ దేశాలు అపాయంలో పడ్డాయి. పెట్టుబడిదారీ విధానాన్ని బతికించడానికి ఇంగ్లండ్ పెట్టుబడిదారీ ఆర్థికవేత్త జాన్ మేనార్డ్ కీన్స్ అనేక సంక్షేమ పథకాలను సూచించారు. వాటిని అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ డీల్ (కొత్త ఒప్పందం) పేరుతో అనేక రూపాల్లో ధారావాహికంగా అమలు చేశారు. ఈ పథకాలు ప్రజల అభిమానాన్ని చూరగొన్నాయి. మన దేశంతో సహా అనేక పెట్టుబడిదారీ దేశాలు ఆ పథకాలను అమలు చేశాయి, చేస్తూనే ఉన్నాయి. కొన్ని రాష్ట్రాలూ అదే బాటలో పయనిస్తున్నాయి. అయితే అవి అభివృద్ధికి దారితీయని, కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చే పథకాలు. కమ్యూనిజాన్ని సడలించి చైనా నమూనా సోషలిజాన్ని పాటిస్తున్న చైనా ఇప్పుడు ఈ పథకాలను అమలు చేయడం లేదు. పెరిగిన కళాశాల విద్యతో ఉద్యోగార్థులు పెరిగారని అందుకే నిరుద్యోగం పెరిగిందని చైనా సమర్థించుకుంటోంది. ఈ పరిస్థితులు నేడు అన్ని దేశాలకూ వర్తిస్తాయి. వలస వస్తున్న విద్యార్థులతో, చదువరులతో ఉద్యోగాలు చేయించుకుంటూ, దేశ ఉత్పత్తిని పెంచుకుంటూ అదే పరిస్థితిని రాజకీయ సామాజిక సమస్యలకు దారి తీయని విధంగా అమెరికా తన అభివృద్ధికి వాడుకుంటోంది. సామ్రాజ్యవాద వ్యతిరేక శిబిరంలో ప్రధాన ప్రత్యామ్నాయ పాత్ర పోషించ గల చైనా అమెరికా శిబిరానికి విమర్శల అస్త్రాలను అందించరాదు. స్వదేశీ సమస్యల పరిష్కారంలోనూ ఆదర్శంగా నిలవాలి.

## మైనర్ బాలికపై జరిగినా అత్యాచారానికి సహకరించిన వారిని కూడా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి- ఐద్వా





కర్నూలు, జూన్ 23విభారె న్యూస్ : గోనెగండ్ల మండలంలోని గంజీహల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన కామ పిచాచి వాడి భార్య చేతనే అమ్మాయిని పిలిపించుకొని గత రెండు రోజుల కిందట అత్యాచారానికి పాల్పడ్డాడు. గోనెగండ్ల పోలీసులకు కంప్లైంట్ చేస్తే అత్యాచారానికి సహకరించిన వారిని వదిలేసి కేవలం అత్యాచారానికి పాల్పడిన వాడిని మాత్రమే అరెస్టు చేశారు. అత్యాచారానికి సహకరించిన వారిని అరెస్టు చేయాలని కోరుతూ నిన్న కలెక్టర్ కార్యాలయం దగ్గరికి తమ బాధలను చెప్పుకోవడానికి వస్తుంటే చాలా దుర్మార్గంగా గోనెగండ్ల ఎస్ఐ దుర్భసలాడి గ్రామ ప్రజలను మైనర్ బాలిక తల్లిదండ్రులను అడ్డుకోవడంతో ఏమి చేయలేని నీసహాయ స్థితిలో బాలిక తల్లి తండ్రి కుటుంబంతో పెట్రోల్ పోసుకొని అంటించుకునే ప్రయత్నం చేశారు. అక్కడే ఉన్న ప్రజలు అడ్డుకోవడంతో బాలిక తల్లి పెట్రోల్ తాగి ఆమె అనారోగ్యం పాలవ్వడం తో కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. మైనర్ బాలిక తల్లిని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరుణ అలివేలు జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్ పద్మ ఓల్డ్ సిటీ కార్యదర్శి బంగి పద్మ నాయకులు మహేశ్వరి ప్రభుత్వ వైద్యశాలలో పరామర్శించారు. అత్యాచారం జరిగిన సంఘటనను అమ్మాయినీ, తల్లిదండ్రులను అడిగి తెలుసుకునిగ్రాభ్రాంతికి లోనయ్యారు. ఐద్వా నాయకులు తక్షణమే అత్యాచారానికి పాల్పడిన దుర్మార్గుడిని మరియు సహకరించిన వారిని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి భైలు ఇవ్వకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితులను కాపాడుతున్న గోనెగండ్ల ఎస్సై ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అత్యాచారానికి గురైన బాలిక కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ ఎస్పీ సందర్శించి మానసికంగా శారీరకంగా తీవ్రమైన హింస ఎదుర్కొంటున్న కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముందే పేదరికంతో బాధపడుతున్న కుటుంబానికి ఇలాంటి కామపిశాచి వల్ల జరిగిన నష్టంతో ఆ కుటుంబం నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. అలాగే మైనర్ బాలికను ప్రభుత్వమే అక్కడి నుండి ఏదైనా దూర ప్రాంతంలో తీసుకువచ్చి చదివించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## సప్లిమెంటరీ లో 11వ స్థానంలో నంద్యాల జిల్లా

నంద్యాల మా ప్రతినిధి జూన్ 23 విభారె న్యూస్ :– జూన్– 2023 నెలలో నిర్వహించిన పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను ప్రభుత్వ సంచాలకులు విడుదల చేశారు . నంద్యాల జిల్లాలో మొత్తం పరీక్షకు 10,092 మంది (బాలురు – 5896 + బాలికలు – 4196) హాజరుయ్యినారు. అందులో 6559 మంది (బాలురు 3580 + బాలికలు 2979) ఉతీర్ణతో సాధించినారని . రాష్ట్రంలో 64.99 శాతం , ఉతీర్ణతో 11వ స్థానంలో నంద్యాల జిల్లా కైవసం చేసుకుందని., జిల్లా విద్యాశాఖాధికారి కె. సుధాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు రీకౌంటింగ్ అండ్ రీవెరిఫికేషన్ పై తగు సూచనలు చేశారు. జవాబు పత్రాల "రికౌంటింగ్" కోసం ప్రతి సబ్జెక్టుకు రూ.1000/– మొత్తాన్ని 29–06–2023 లేదా అంతకు ముందు చెల్లించాలని తెలిపారు. .

## పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించాలి

### వామపక్షం అఖిలపక్షాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



ఎమ్మిగనూర్ టౌన్ జూన్ 23 విభారె న్యూస్‌రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, సర్దుబాటు చార్జీలు ఉపసంహరించుకోవాలని అఖిలపక్ష, వామపక్షాల పార్టీలు డిమాండ్ చేశాయి. శుక్రవారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఏర్పాటైన సమావేశానికి సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి జి రంగన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారం మోపుతున్నారని అన్నారు విద్యుత్ వినియోగదారులపై రూ 57 వేల కోట్లు భారం మోపారని, టారిఫ్ కుదింపు స్లాబుల మార్పు, ఫిక్స్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, అదనపు డిపాజిట్లు రూపంలో గత నాలుగు సంవత్సరాలగా భారం మోపారని, నాలుగేళ్ల పాలనలో 9 పర్యాయాలు విద్యుత్ చార్జీలు పెంచారని విమర్శించారు తను అనుయాయుల కంపెనీలకు ప్రజాధనాన్ని అప్పనంగా ఇస్తున్నారని, హిందుజా కంపెనీ బకాయిలు చెల్లించేందుకు దాదాపు రూ 2834 కోట్లు అప్పులు చేశారన్నారు ఇకనైనా ప్రజలపై భారం వేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో తెలుగుదేశం, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, బీసీ సంఘం మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా అహోబిల మఠం పీఠాధిపతి తిరు నక్షత్ర వేడుకలు

ఆళ్లగడ్డ ప్రతినిధి విభారె న్యూస్ జూన్ 23 :– అహోబిలం 46వ పీఠాధిపతి శ్రీవన్ శ్రీ శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి 68 వ తిరునక్షత్ర వేడుకలు చెన్నైలోని అహోబిల మఠంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అహోబిల మఠం నుండి చెన్నైలోని అహోబిల మఠానికి ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాల ఆచార్యులు, మలియార్ సౌమ్యనారాయణ, అర్చక బృందం మధుసూదనాచార్యులు తదితరులు ఆనవాయితీ ప్రకారం ప్రత్యేకంగా మర్యాదలు తీసుకొని వెళ్లి అక్కడ పీఠాధిపతి కి సమర్పించారు.



## మహానంది క్షేత్రంలో కర్ణాటక జడ్జి



నంద్యాల మా ప్రతినిధి జూన్ 23 విభారె న్యూస్ :–మహానంది క్షేత్రంలో కర్ణాటక హైకోర్టు జడ్జి బసవరాజు శుక్రవారం ఉదయం స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్జీ బసవరాజు కు మహనంది దేవస్థానం ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

## నందమూరి నగర్ లో శానిటేషన్ విఫలం--- సీపీఐ





నంద్యాల మా ప్రతినిధి జూన్ 23 విభారె న్యూస్ :–నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన నందమూరి నగర్ 37 వ వార్డు వీధి కుక్కలతో చెత్తాచెదారంతో మురికి నీటితో నిండి దయనీయ పరిస్థితిలో ఉందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అన్నారు. శానిటేషన్ పై తనిఖీలు లేవని అన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూనందమూరి నగర్ ఏర్పడి 40 సంవత్సరములు దాటిన కూడా అక్కడ ఇప్పటికీ మౌలిక వసతులు లేవు సిసి రోడ్లు లేవు సరియైన డ్రైనేజీలు లేవు సక్రమంగా వీధి దీపాలు వెలగడం లేదు వర్షాకాలం వచ్చిందంటే చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ బురదతో వర్షపు నీటితో ఉంటాయని తెలిపారు. 37 వ వార్డులో అయితే నీళ్ల ట్యాంకు ఎదురుగా నడివీధిలో డంపు యార్డును మరిపించే విధంగా అక్కడ చెత్త వేయడం వలన వర్షం పడితే దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి హుస్సేన్సా సహాయ కార్యదర్శి మా భాష భాష రాము మహిళలు పాల్గొన్నారు.

## షేక్ ఖైరూన్ బీ పై పీడీ యాక్టు కడప జైలుకు తరలింపు





నంద్యాల మా ప్రతినిధి జూన్ 23 విభారె న్యూస్ :– బండి ఆత్మకూరు మరియు నంద్యాల పట్టణ పరిసర ప్రాంతములలో నిరంతరము " గంజాయి వంటి మాదకద్రవ్యాల కార్యకలాపాలకు పాలుపడుతున్నదని, మరియు ప్రజలకు ప్రమాదకరముగా మారుతున్నది అని, షేక్ ఖైరూన్ బీ పై పీడీ యాక్టు కింద కేసు నమోదు చేశామని నంద్యాల జిల్లా ఎస్పీ , కే.రఘువీర్ రెడ్డి. శుక్రవారం నాడు ఓ ప్రకటనలో తెలిపారు. షేక్ ఖైరూన్ బీ , ఎ. కోడూరు గ్రామము, బండి అత్మకూరు మండలము, నంద్యాల జిల్లాకు చెందినవారని తెలిపారు. గడిచిన కొన్ని సంవత్సరాల నుండి గంజాయి మాదకద్రవ్యాల కార్యకలపాల నేరాలలో పాల్గొని చాలా ప్రమాదకరమైన వ్యక్తిగా మారిందని . ఈమెపై ఇప్పటివరకు 7 గంజాయి కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన ఈమె ప్రవర్తన లో ఎలాంటి మార్పు రాలేదన్నారు . సదరు విషయము పై నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి ప్రతిపాదనలు పంపగా కలెక్టర్ గారు ఈమె పై పీడీ యాక్టు కు ఉత్తర్వులు జారీ చేసినారని అన్నారు . శుక్రవారం బండి ఆత్మకూర్ ఎస్సై టి.బాబు మరియు సిబ్బంది, ఈమెను అదుపులోకి తీసుకొని కేంద్ర కారాగారము , కడప జైలుకు తరలించామని అన్నారు .

## రోడ్డు ప్రమాదంలో అగ్ని మాపక సిబ్బంది మృతి

నంద్యాల మా ప్రతినిధి జూన్ 23 విభారె న్యూస్ :– నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ రూరల్ పరిధిలోని బత్తలూరు, నల్లగట్ల గ్రామాల మధ్య జాతీయ రహదారిలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల అగ్నిమాపక శాఖలో ఫైర్ మెన్ గా పనిచేస్తున్న పగడాల సంజీవ రాయుడు(42) దుర్మరణం పాలయ్యారు. నంద్యాల నుండి ఆళ్లగడ్డకు ఆయన బైక్పై వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఆయన స్పాట్లో మరణించాడు. ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఏపీలో అన్నా వర్సెస్ చెల్లి..?

కడప, జూన్ 23, 'నేను జగనన్న వదిలిన బాణాన్ని. జగనన్నకు ఒక్క ఛాన్స్ ఇవ్వండి. వైసీపీకి ఓటెయ్యండి' ఈ వ్యాఖ్యలు చేసింది ఎవరో అందరికీ అర్థమయ్యే ఉంటుంది కదూ. ఇంకెవరు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల. ఒకప్పుడు అన్న వైఎస్ జగన్‌కు కొండంత అండగా నిలిచారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి అధికారంలోకి తీసుకువచ్చే వరకు అన్నకు తోడుగా నిలిచారు. అన్న జైల్లో ఉన్నప్పుడు మరో ప్రజాప్రస్థానం పేరుతో పాదయాత్ర సైతం చేశారు. 2014, 2019 ఎన్నికల ప్రచారంలో స్టార్ కాంపైనర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇదంతా గతం. కానీ ఇప్పుడు సీన్ మారింది. ఒకప్పుడు రక్తం పంచుకుపుట్టిన చెల్లిగా అన్నకు తోడుగా ఎన్నికల ప్రచారం చేసిన వైఎస్ షర్మిల మళ్లీ ఏపీకి వస్తారని ప్రచారం జరుగుతుంది. తెలంగాణలో పార్టీ పెట్టిన ఆమె తెలంగాణకు పరిమితం కాకుండా ఏపీకి ఎందుకు వస్తున్నారు. వైఎస్ఆర్ టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తారని తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో యాక్టివ్ చేసేందుకు ఆమె ఏపీలో అడుగు పెట్టబోతున్నారని ప్రచారం జరుగుతుంది. ఇదే నిజమైతే వచ్చే ఎన్నికలు అన్నా వర్సెస్ చెల్లెలుగా మరే అవకాశం లేకపోలేదు. 2019 ఎన్నికల అనంతరం వైఎస్ షర్మిల తెలంగాణకే పరిమితమయ్యారు. ఏపీ సీఎం, సోదరుడు వైఎస్ జగన్‌తో వైఎస్ షర్మిలకు పదవులు, ఆస్తుల పంపకాల విషయంలో విభేదాలు తలెత్తినట్లు ప్రచారం జరిగింది. ఈ పరిణామాలతో వైఎస్ షర్మిల వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని స్థాపించడంతోపాటు తెలంగాణ వ్యాప్తంగా అనేక ధర్నాలు, నిరసనలు చేశారు. అంతేకాదు పోరాటాలు సైతం చేశారు. పాదయాత్ర సైతం చేపట్టిన సంగతి తెలిసిందే. తెలంగాణ కోడలిని అంటూనే బీఆర్ఎస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో షర్మిల ధ్వజమెత్తుతున్న సంగతి తెలిసిందే. అయితే తెలంగాణలో వైఎస్ఆర్టీపీకి ఆదరణ అంతగా ఉండదని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. అంతేకాదు తెలంగాణ రాజకీయ పార్టీలు సైతం వైఎస్ షర్మిలను స్థానికేతరురాలిగా విమర్శలు చేస్తున్నారు. ఇలా అయితే




తెలంగాణలో నెగ్గుకు రావడం కష్టమని వైఎస్ షర్మిల భావించినట్లున్నారు. అదే తరుణంలో కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించింది. దీంతో ఆమె దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లింది. తెలంగాణలో అగమ్యగోచరంగా తిరుగుతున్న బాణాన్ని ఇప్పుడు ఏపీవైపు ఎక్కుపెట్టింది అని ప్రచారం జరుగుతుంది. ఇంతకీ ఏపీవైపు వైఎస్ షర్మిల ఎందుకు వస్తుందనే సందేహం కలిగే ఉండొచ్చు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసేందుకు షర్మిల సిద్ధమయ్యారనే ప్రచారం జరుగుతుంది. వైఎస్ఆర్టీపీని కాంగ్రెస్‌లో విలీనం అనంతరం ఆమె ఏపీ కాంగ్రెస్‌కు సారథ్యం వహిస్తారనే ప్రచారం జరుగుతుంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇప్పటికే ధృవీకరించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో జూలై 6న ఇడుపులపాయకు సోనియా గాంధీ లేదా రాహుల్ గాంధీతో కలిసి వైఎస్ షర్మిల రాబోతున్నట్లు సమాచారం. అక్కడ వైఎస్ షర్మిలతో కలిసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పిస్తారు. ఆ తర్వాత అక్కడ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బహిరంగసభ లేదా కాంగ్రెస్ నేతలతో సమావేశం జరుగుతుందని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. బహిరంగ సభ లేదా కాంగ్రెస్ నేతల సమావేశంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని షర్మిల విలీనం చేస్తున్నట్లు ప్రకటిస్తారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అదే సమావేశంలో షర్మిలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకుంటారని ప్రచారం జరుగుతుంది. అనంతరం ఏపీ కాంగ్రెస్ పగ్గాలు వైఎస్ షర్మిలకు అప్పగించబోతున్నట్లు ప్రచారం జరుగుతుంది. రాహుల్ గాంధీని ప్రధానిమంత్రిని చేయడమే వైఎస్ రాజశేఖర్ రెడ్డి లక్ష్యం. వైఎస్ఆర్ మరణించే వరకు రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని పలు వేదికలపై ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే తండ్రి కోరికను నెరవేర్చడమే తన లక్ష్యమని వైఎస్ షర్మిల భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్‌లో చేరతారని ప్రచారం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ నాయకురాలిగా రాష్ట్ర రాజకీయాల్లో వైఎస్ షర్మిల క్రియాశీకలంగా వ్యవహరిస్తే ఎవరికి లాభం అనేది ఆసక్తికరంగా మారింది. వైఎస్ షర్మిల నిజంగానే కాంగ్రెస్‌లో చేరితే వైసీపీని, ప్రభుత్వాన్ని, వైసీపీ పాలనలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను షర్మిల నిలదీయాల్సి ఉంటుంది. అధికార పార్టీని విమర్శించకుండా రాజకీయం చేయడం అసాధ్యం. అలాగని షర్మిల వైసీపీపై విమర్శలు చేస్తే ఆ పార్టీ విశ్వసనీయతకు ఇబ్బందే. అంతేకాదు షర్మిలపై మంత్రులు, ఎమ్మెల్యేలు ఎదురుదాడికి దిగితే అది రాజకీయ యుద్ధం. కానీ అంతటికి సాహసిస్తారా అన్న చర్చ మొదలైంది. కాబట్టి జగనన్న బాణం గురి తప్పి తిరిగి వచ్చి ఆయనకే గుచ్చుకొంటే రాజకీయాలలో పరాభవం తప్పదనే ప్రచారం కూడా లేకపోలేదుమరోవైపు వైఎస్ షర్మిల ఎంట్రీతో ప్రతిపక్ష తెలుగుదేశం, జనసేనలకు ఇబ్బంది అనే ప్రచారం కూడా ఉంది. వైసీపీ వ్యతిరేక ఓటును క్యాష్ చేసుకోవాలని ఆ పార్టీలు భావిస్తున్నాయి. అయితే వైఎస్ షర్మిల రంగంలోకి దిగితే ఆ ఓట్లు కాస్త ఆమె వైపునకు పడతాయని ఫలితంగా అది ప్రతిపక్షాలకు నష్టం చేకూర్చడంతోపాటు వైసీపీకి మరింత లబ్ధి చేకూర్చినట్లు అవుతుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది

## బాలుడ్ని ఎత్తుకెళ్లిన చిరుత... కానీ సేఫ్

తిరుమల, జూన్ 23, (న్యూస్ పల్స్)తిరుమల అలిపిరి నడక మార్గంలో చిరుత పులి హల్ చల్ చేసింది. ఏడవ మైలు వద్ద చిరుత ఐదేళ్ళ బాలుడిపై దాడి చేసి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లింది. బాలుడితో పాటుగా ఉన్న బాలుడి తాత, భక్తులు కేకలు వేస్తూ అటవీ ప్రాంతంలో చిరుతను వెంబడించడంతో దాదాపు 150 మీటర్ల దూరంలో చిరుత బాలుడిని వదిలి వెళ్ళింది. ఐతే అటవీ ప్రాంతంలో ఏడుస్తున్న బాలుడిని గుర్తించిన అటవీ శాఖ ఉద్యోగి బాలుడిని సురక్షితంగా అటవీ ప్రాంతం నుండి బయటకు తీసుకొచ్చి టీటీడీ విజిలెన్స్, పోలీసు సిబ్బందికి సమాచారం అందించారు. చిరుత దాడిలో బాలుడి తలకు, గుండె భాగంలో తీవ్రంగా గాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని బాలుడిని హుటాహుటిన 108 వాహనంలో తిరుపతిలోని చిన్న పిల్లల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరో వైపు చిరుత దాడి ఘటనలో గాయపడ్డ బాలుడిని టీటీడీ ఈఓ ధర్మారెడ్డి పరామర్శించారు.

# అనంతలో క్రెడిట్ వార్

అనంతపురం, జూన్ 23, ఏపీలో ఇప్పుడు ఏ అభివృద్ధి పని జరిగినా క్రెడిట్ వార్ మాత్రం కామనైపోయింది. మేం పునాది వేశామని ఒకరంటే? మేం పూర్తి చేశామని మరొకరు కౌంటరిస్తూ? పొలిటికల్ హీట్ పెంచేస్తున్నారు. పై నుంచి కింది దాకా అన్ని దశల్లో ఇదే వరస. ఇప్పుడు అనంతపురంలోని ఓ వంతెన కూడా ఈ వార్‌లో నలిగిపోతూ? అసలు నన్నెందుకు కట్టార్రా నాయనా?అని ఆత్మఘోష వెళ్ళబోసుకుంటోందట. అనంతపురం వాసుల ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెడుతూ? టవర్ క్లాక్ దగ్గర ఫ్లైవోవర్ నిర్మించారు. గతంలో ఇక్కడున్న పాత బ్రిడ్జి బాగా దెబ్బతిని.. పెరిగిన ట్రాఫిక్ కి అనుకూలంగా లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అదే సమయంలో అనంతపురం మీదుగా చెన్నై- బళ్లారి జాతీయ రహదారి విస్తరణ పనులు జరిగాయి. ఈ ప్రతిపాదన చాలా ఏళ్ల నుంచి ఉన్నా.. వైసీపీ అధికారంలోకి వచ్చాక పనుల వేగం పెరిగింది.సుమారు 311 కోట్లతో జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా అనంతపురం ఎంట్రన్స్‌లో ఉన్న పంగల్ రోడ్డు నుంచి బళ్లారి రోడ్డు వరకు విస్తరణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా టవర్ క్లాక్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మించారు. 15 నెలల్లోనే పాత బ్రిడ్జి కూల్చివేయడం, కొత్తగా రెండు వరుసల్లో కొత్త ఫ్లై వోవర్ కట్టడం జరిగిపోయాయి. ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల నగర రూపు కూడా మారిందన్నది లోకల్ టాక్. సీఎంగా జగన్ ప్రమాణస్వీకారం చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కొత్త బ్రిడ్జి మీద వైసీపీ నాయకులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అదే రోజు రాత్రి విద్యుత్ దీపాల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ క్రెడిట్ అంతా వైసీపీదేనని చెబుతున్నారు ఆ పార్టీ నాయకులు. సరిగ్గా ఇక్కడే టిడిపి నేతలు ఎంటరైపోయారు. అసలు ఈ ఫ్లైవోవర్ మా పుణ్యమేనంటూ ప్రచారం మొదలుపెట్టారు. గతంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి దగ్గరికి చాలాసార్లు వెళ్లి బ్రిడ్జి కోసం ప్రయత్నాలు చేశామని, అది టీడీపీ హయాంలోనే మంజూరైందని చెప్పుకుంటున్నారట ఆ పార్టీ నేతలు. దీని మీద వైసిపి, టిడిపి నాయకుల మధ్య మాటలు యుద్ధం జరుగుతోంది. మేం శాంక్షన్ చేయించుకు వచ్చామన్నది టీడీపీ వెర్షన్ కాగా?అంత సీన్ ఉంటే.. పనులు ఎందుకు పూర్తి చేయలేకపోయారన్నది వైసీపీ క్వశ్చన్.ఆ రెండు పార్టీలు అలా పోట్లాడుకుంటే? మేమున్నామంటూ మధ్యలో ఎంటరైపోయారు బీజేపీ నాయకులు. బ్రిడ్జి క్రెడిట్ మొత్తం మాదంటూ గట్టిగా వాయిస్ వినిపిస్తున్నారు. మొత్తం కేంద్ర ప్రభుత్వ నిధులతో వంతెన కడితే? మధ్యలో మీ పెత్తనమేందన్నది కాషాయ పార్టీ క్వశ్చన్. కష్టమైనా నష్టమైనా అంతా మాదేనని, క్రెడిట్ మాకే దక్కాలని అంటున్నారట బీజేపీ నేతలు. మేం తెచ్చిన నిధులతో వాళ్ళు సోకులు చేసుకుంటున్నారని విమర్శిస్తోంది అనంతపురం కమలదళం.అసలు మాది, మీది అని కొట్టుకోవడానికి వీళ్లంతా ఎవరు? అది జనం సొమ్ముతో? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో జరిగిన నిర్మాణం కదా అన్నది కామన్ మ్యాన్ వాయిస్. ఆ విషయాన్ని పక్కనబెట్టి మూడు పార్టీలు క్రెడిట్ వార్‌కు దిగడం జిల్లాలో పొలిటికల్ హీట్ పెంచుతోంది.నిర్మాణ పరమైన క్రెడిట్ కోసం కొట్టుకోవడం ఒక ఎత్తయితే?.ఇప్పుడు ఇంకో రకమైన రాజకీయం రంజుగా నడుస్తోంది. బ్రిడ్జిని అయితే తాత్కాలికంగా ప్రారంభించారు..కానీ.. ఇంకా పేరు పెట్టలేదు. సీఎం జగన్ చేత గ్రాండ్‌గా రిబ్బన్ కత్తిరించి బ్రిడ్జికి పేరు పెట్టాలని భావిస్తున్నారు వైసీపీ నాయకులు. మిగిలిన పార్టీలు, ప్రజా సంఘాలు మాత్రం పూలే, అంబేద్కర్, అబ్దుల్ కలాం, తరిమెల నాగిరెడ్డి ,నీలం సంజీవరెడ్డి ఇలా రకరకాల పేర్లు సూచిస్తున్నాయి. ఈ విషయంలో కూడా పొలిటికల్ వార్ జరుగుతూనే ఉంది. జనం మాత్రం క్రెడిట్ ఎవరన్నా తీసుకోనీ? ఎవరి పేరైనా పెట్టుకోనీ?మాకు ట్రాఫిక్ ఇబ్బందులు తీరాయని హ్యాపీగా ఉన్నారు. రాజకీయ నాయకుల బారసాల తిప్పల్ని మాత్రం ఆసక్తిగా గమనిస్తున్నారు.

# ఇంద్రసేన్... కనిపించరేమి...

హైద్రాబాద్, జూన్ 23, (న్యూస్ పల్స్)నల్లు ఇంద్రసేనారెడ్డి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీలో ఓ వెలుగు వెలిగిన నాయకుడు. అప్పట్లో వేళ్లమీద లెక్కపెట్టే బీజేపీ నేతల్లో ఒకరు. గతంలో బీజేపీకి రాష్ట్ర చీఫ్‌గానూ పనిచేశారు ఇంద్రసేనారెడ్డి. ప్రస్తుతం బీజేపీలో ఇతర పార్టీల నాయకుల చేరికలకు సంబంధించిన కమిటీకి ఛైర్మన్‌గా ఉన్నారు. ఇంద్రసేనారెడ్డితోపాటు ఆ కమిటీలో ఏడుగురు పార్టీ నేతలు సభ్యులు. తెలంగాణలో బీజేపీలో ఎవరైనా చేరాలి అని అనుకుంటే ఈ కమిటీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటుంది. వచ్చేవారి వల్ల పార్టీకి ఏ మేరకు లాభం.. వాళ్ల బ్యాక్‌గ్రౌండ్.. తదితర అంశాలను వాకబు చేయాల్సిన బాధ్యత ఈ కమిటీదే. ఈ విషయాలలో ఇంద్రసేనారెడ్డి నిక్కచ్చిగా ఉంటారు.. బీజేపీ లైన్‌లో ఆలోచిస్తారు.. ఆయన ఒకే అంటే పార్టీలో ఇంకేవరూ ఊహూ అనబోరని లెక్కలేసుకున్నారు కమలనాథులు. కానీ.. సీన్ రివర్స్. ఆ క్రమంలోనే కాషాయ శిబిరంలో చర్చల్లోకి వస్తున్నారు ఇంద్రసేనారెడ్డి.చేరికల కమిటీ వేసి నెలలు గడుస్తున్నా.. ఇంద్రాసేనారెడ్డి అండ్ బ్యాచ్ చేసింది ఏంటి అంటే..? ఏమీ లేదని చెవులు కొరుక్కుంటున్నారట పార్టీ నేతలు. అయితే ఇంద్రాసేనారెడ్డికి పని అప్పగిస్తే ఖాళీగా ఉండబోరని పార్టీ నేతల అభిప్రాయం. ఆ మేరకు కొంత వర్కవుట్ చేశారని టాక్. బీజేపీలో చేరేవారు ఎవరు? అనే దానిపై ఒక జాబితా సిద్ధం చేశారట. ఆ లిస్టను పార్టీ పెద్దల ముందు పెట్టినట్టు తెలుస్తోంది. కానీ.. ఆ పేర్లపై పార్టీలోని కీలక నేతలు పెదవి విరిచినట్టు సమాచారం. కొందరికి ఆ జాబితాలోని పేర్లు నచ్చలేదట. ఒకసారి బీజేపీలోకి వచ్చి వెళ్లిన వారి పేర్లు ఉండటంతో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయట. ఆ విషయంలో తన స్టాండ్‌ను గట్టిగా వినిపించారట ఇంద్రసేనారెడ్డి.బీజేపీలో చేరికలపై జరిగిన వాదోపవాదాలు నేతల మధ్య హీట్ రాజేసినట్టు తెలుస్తోంది. పార్టీ నేతల అభ్యంతరాలను చూసిన తర్వాత.. ఇలా అయితే బీజేపీలో చేరేవారు ఎవరుంటారు అనే ఫీలింగ్‌లో ఇంద్రాసేనారెడ్డి ఉన్నారట. ఈ విషయంలో ఫ్రీ హ్యాండ్ ఇవ్వకపోతే తమ కమిటీ ఎందుకు అని ప్రశ్నిస్తున్నారట. కత్తి డాలు లేని ఈ బాధ్యతలు తనకెందుకు.. వద్దు అని ముఖం మీదే చెప్పేశారట ఇంద్రసేనారెడ్డి. బీజేపీలో చేరేందుకు తన దగ్గరికి వచ్చే నేతలకు ఏం చెప్పాలో తెలియక సతమతం అవుతున్నట్టు తెలుస్తోంది. జిల్లా నాయకులు వచ్చి ఫలానావాళు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని చెబితే.. తెగ ఇబ్బంది పడుతున్నారట. ప్రస్తుత పరిస్థితుల్లో చేరికల కమిటీకి ఛైర్మన్‌గా కొనసాగితే.. ఉన్న గౌరవం పోతుందనే ఆందోళనలో ఉన్నారట ఇంద్రసేనారెడ్డి. రాజకీయంగా బదనాం అయిపోతామని టెన్షన్ పడుతున్నారట. మరి.. సీనియర్ బీజేపీ నేత లేవనెత్తిన అంశాలపై పార్టీ పెద్దలు పునారాలోచన చేస్తారో లేక ఇంద్రసేనారెడ్డే తప్పుకొంటారో చూడాలి.

## పురుషోత్తపురం చెక్ పోస్టు వద్ద గంజాయి అమ్మకాలు

ఇచ్ఛాపురం ఇచ్ఛాపురం మండలం పురుషోత్తపురం చెక్ పోస్టు వద్ద రెండు దుకాణాల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు ఇద్దరు మహిళలు నుండి అక్రమంగా విక్రయాలకు నిల్వ ఉంచిన సుమారు 13 కిలోల గంజాయిని స్వాధీనం చేశారు. అనంతరం ఇద్దరు మహిళలు వారి నివాస గృహాల్లో కూడా తనిఖీలు నిర్వహించారు. సుమారు 87 కిలోల గంజాయిని, ఒక కిలో ఓపియం ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మహిళలపై కేసు నమోదు చేశారు.మొత్తం 101.03 కిలోల గంజాయి మరియు 1.031 కిలోల ఓపియం ను స్వాధీనం చేసుకున్న సెబ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక అభినందించారు.యువత గంజాయి వంటి మత్తు వ్యసనాలకి అలవాటు పడి వారి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఎస్పీ హితవుపలికారు. గంజాయి, నాటుసారా అక్రమరవాణా,విక్రయాలు కేసుల్లో ఉన్న నిందితులపై నిఘా పెట్టడం, వారికి కౌన్సెలింగ్ నిర్వహించడం ద్వారా మహిళ పోలీసులు, క్యాంపస్ కాప్స్, జాగృతి కార్యక్రమాల్లో భాగస్వాములైన వారితో ముందస్తు సమాచారాన్ని సేకరించడం ద్వారా జిల్లాను నాటుసారా, గంజాయి రహితంగా చేసేందుకు కృషిచేస్తున్నట్లు ఎస్పీ వివరించారు.గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. అటువంటి చర్యలకు పాల్పడే వారి వివరాలను పోలీసులకి తెలియజేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.

# పవన్ కళ్యాణ్ కోసం విజయమాల

అమలాపురం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న వారాహి యాత్ర విజయవంతం కావాలని...ఆయన ఆశయం నెరవేరాలని, రాష్ట్రంలో న్యాయ బద్ధ పాలన రావాలని ఆకాంక్షిస్తూ అమలాపురంలో ఆయన అభిమానులు వెండి పూలతో ఒక ప్రత్యేక విజయమాలను తయారు చేయించి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు చేయించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మెడలో అలంకరించడానికి ఆయన అభిమానులు 511 వెండి పూలతో అత్యంత సుందరంగా విజయమాలను తయారు చేయించారు. పవన్ కళ్యాణ్ మెడలో వేసేందుకు తయారు చేయించిన వెండి పూల విజయ మాలకు సోమవారం అమలాపురం మండలం సమనస శ్రీ పోలేరమ్మ గుడిలో అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారాహి నవరాత్రి దీక్ష ప్రారంభం సందర్భంగా శ్రీ పోలేరమ్మ అమ్మవారి అనుగ్రహం పవన్ కళ్యాణ్ కు పరిపూర్ణంగా లభించాలని ఆకాంక్షిస్తూ అమ్మవారికి ఆవాహన చేసి విజయ మాలకు ప్రత్యేక పూజలు చేయించారు. ఈ విజయ మాలను ఈనెల 22, 23 తేదీలలో అమలాపురం లో వారాహి యాత్ర నిర్వహించనున్న పవన్ కళ్యాణ్ మెడలో అభిమానులు అలంకరించనున్నారు.

# 70 మంది దళారీలు అరెస్ట్... 214 కేసులు నమోదు: సుబ్బారెడ్డి



తిరుపతి: ఆలయాల నిర్మాణమునకు, దళారీ వ్యవస్థను అరికట్టడానికి శ్రీవాణి ట్రస్ట్‌లో దర్శన విధానాన్ని ప్రారంభించామని టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు. 70 మంది దళారీలను అరెస్ట్ చేయడంతో పాటు 214 కేసులు నమోదు చేశామని వివరించారు. శ్రీవాణి ట్రస్ట్‌కి భక్తులు ఇచ్చిన విరాళాలకు టికెట్లతో పాటు రసీదు ఇస్తున్నామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌కి ఇప్పటి వరకు రూ. 861 కోట్ల విరాళాలు అందించామన్నారు.రూ. 603 కోట్లు బ్యాంకులో డిపాజిట్లు చేయ్యగా పలు బ్యాంకుల అకౌంట్లలో రూ. 139 కోట్లు నిధులు వచ్చాయన్నారు. శ్రీవాణి ట్రస్ట్ డిపాజిట్లపై రూ. 36 కోట్లు వడ్డీ చేస్తామన్నారు. ఆలయాల నిర్మాణానికి రూ. 120 కోట్లు వ్యయం చేశామన్నారు. ఎపి, తెలంగాణ, తమిళనాడు, పాండిచ్చేరిలోని 127 పురాతన ఆలయాల పున:నిర్మాణం చేశామన్నారు. వీటికి రూ. 139 కోట్లు కేటాయింపులు చేశామన్నారు. 2273 ఆలయాలు, గోశాలలు, భజన మందిరాల నిర్మాణానికి రూ. 227 కోట్లు, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో 1953 ఆలయాలు, సమ్రస్తా ఫౌండేషన్ ద్వారా 320 ఆలయాలు నిర్మిస్తున్నామని చెప్పారు.

## ముద్రగడకు జనసైనికుల వినూత్న నిరసన

కాకినాడ, జూన్ 23, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను విమర్శిస్తూ.. ద్వారంపూడిని సమర్థిస్తూ లేఖ రాసిన ముద్రగడ పద్మనాభంపై జనసేన పార్టీకి చెందిన కార్యకర్తలు వినూత్న నిరసన తెలుపుతున్నారు. కాపు రిజర్వేషన్ల పోరాటానికి ద్వారంపూడి సహకరించారని అలాంటి వ్యక్తిపై నిందలేయడం ఏమిటని ముద్రగడ లేఖలో పేర్కొన్నారు. దీంతో కాపు రిజర్వేషన్ల పోరాటాన్ని ముద్రగడ వైసీపీకి తాకట్టు పెట్టారని.. జనసైనికులు మండి పడుతున్నారు. అందుకే.. ఒక్కో కార్యకర్త రూ. వెయ్యి చొప్పున ముద్రగకు మనీయార్డర్ చే?తున్నారు. గోదావరి జిల్లాల్లో దీన్నో ఉద్యమంలా చేపట్టి పెద్ద ఎత్తున ఒక్కొక్కరు రూ. వెయ్యి చొప్పున ముద్రగడకు పంపుతున్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి గతంలో కాపు ఉద్యమానికి సహకరించారని లేఖలో ముద్రగడ కొనియాడారు. దీంతో కాపు ఉద్యమంలో ముద్రగడతో ప్రయాణించినప్పుడు తెలియక ఆయనతో ఉప్మా తిన్నామని జనసేన కార్యకర్తలు చెబుతున్నారు. ఆ ఉప్మా పంపిన ద్వారంపూడికి డబ్బులు తిరిగి పంపాలంటూ ముద్రగడకు మనియార్డర్లు పంపుతున్నారు. ఉద్యమాన్ని ద్వారంపూడికి తాకట్టు పెట్టిన ముద్రగడ తిరిగి డబ్బులు ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. "మీరు తిన్న ఉప్మాకూ డబ్బులు పంపుతున్నాం" అంటూ జనసేన పీఏసీ సభ్యుడు పంతం నానాజీ వ్యాఖ్యలు చేశారు. ద్వారంపూడిని సమర్థిస్తూ.. పవన్ ను విమర్శిస్తూ ముద్రగడ లేఖ రాయడంపై ఇప్పటికే కాపు సంక్షేమ సేన నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీకి కాపు జాతిని తాకట్టు పెట్టవద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు. ముద్రగడ పద్మనాభం లేఖ కాపులంతా తలదించుకునేలా ఉందన్నారు. ఆయన స్థాయిని ఆయనే ఈ లేఖతో దిగజార్చుకున్నారని తెలిపారు. జనసేనాధిపతిగా ఉన్న పవన్ కళ్యాణ్‌ను సినీ హీరోగా ప్రస్తావించడం వెనుక కుట్ర అర్థం అవుతుందని అన్నారు. కాడి పారేసి ఇంట్లో కూర్చున్న ముద్రగడ ఇప్పుడు లేఖ రాయడం వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. కాపు ఉద్యమంలో నష్టపోయిన వారిని పరామర్శించారా అంటూ నిలదీశారు. వంగవీటి మోహనరంగా పేరు జిల్లాకు పెట్టాలని ఎందుకు డిమాండ్ చేయలేదని కొన్ని కాపు సంఘాలు ముద్రగడను ప్రశ్నిస్తున్నాయి.

## మాట నిలబెట్టుకున్న ఆనంద్ మహీంద్ర: వైట్‌హౌస్ డిన్నర్ వీడియోలను షేర్ చేసిన కార్పొరేట్ దిగ్గజం



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ గౌరవార్ధం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈనెల 22న వైట్‌హౌస్‌లో ఇచ్చిన అధికారిక డిన్నర్‌లో అమెరికాలో భారత సంతతికి చెందిన ప్రముఖులతో పాటు భిన్న రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. అతిధుల జాబితాలో పారిశ్రామిక దిగ్గజం, మహీంద్ర గ్రూప్ చీఫ్ ఆనంద్ మహీంద్ర కూడా ఉన్నారు. ఈ డిన్నర్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆయన సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ప్రదాని మోదీ గౌరవార్ధం వైట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన డిన్నర్ ఫొటోలను షేర్ చేస్తానని ప్రామిస్ చేశా..ఈ విందులో వంటకాల నుంచి మ్యూజిక్ వరకూ మొదటి నుంచి చివరి వరకూ అద్భుతంగా ఉన్నాయని పోస్ట్‌కు కార్పొరేట్ దిగ్గజం క్యాప్షన్ ఇచ్చారు. డిన్నర్‌లో భారత సంస్కృతిని, సంప్రదాయ వంటకాలను ఆరగించేందుకు అతిధులు గుమికూడగా ఏ మేరే వతన్ కే లోగో అని బ్యాండ్ ప్లే చేస్తున్న బ్యూటిఫుల్ వీడియోను మరో ట్వీట్‌లో ఆనంద్ మహీంద్ర షేర్ చేశారు. ఇక అద్భుతమైన వీడియోలను షేర్ చేశారని పలువురు నెటిజన్లు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

## రాయలసీమ జిల్లాలను ఎడారి కాకుండా కాపాడుదాం

### బండ్లపల్లి మదన్మోహన్ రెడ్డి పిలుపు .పర్యావరణ పరిరక్షణ అనే అంశం పై విద్యార్థులకు అవ గాహన.మార్చ్ ఫర్ సైన్స్ ప్రోగ్రామ్ ఆఫ్ ఆజాది కా అమృత మహోత్సవ్ .



బుక్కపట్నం ::విభారె న్యూస్::జూన్ 23 :- సత్యసాయి జిల్లా పరిధిలోని కే జి బి సి బుక్కపట్నం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రూరల్ అగ్రికల్చర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు బండ్లపల్లి మదన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు విద్యార్థులకుఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగానే ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ సమతుల్యం ఇతర అంశాల పట్ల అవగాహన కల్పించుకోవాలని సూచించారు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న మార్పులు కనుగుణంగా శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. అదేవిధంగా రాయలసీమ జిల్లాలు ఎడారి కాబోతున్నాయని శాస్త్రవేత్తలు ముందుగానే తెలియజేస్తున్నారు రాజస్థాన్ తరహాలోనే ఈ రాయలసీమ జిల్లాలు ఎడారులు కాకుండా పర్యావరణం కాపాడడం కోసం మొక్కలు నాటడం నీటిని నిలువ చేయడం పశు పక్ష్యాదులను సంరక్షించుకున్నప్పుడే కరువు నుండి బయటపడడానికి అవకాశం ఉంటుందన్నారు. కొండల్లో గుట్టల్లో చెట్లు నాటే కార్యక్రమ కొనసాగించాలని కోరారు. రాబోవు తరాలకు మనం ఇప్పటి నుంచే వీటిని పెంపొందిస్తే ఎడారి కాకుండా కాపాడుకోవచ్చు అన్నారు . అందుకు విద్యార్థులు సైతం తమ గ్రామాలలో వీటి పైన తల్లిదండ్రులకు అవగాహన కల్పించి జీవకోటి ప్రాణాలకు ప్రాణవాయువులైన పర్యావరణాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలియజేయాలని కోరారు అందుకు తన వంతుగా పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాలు ఇతర ప్రాంతాలలో సమయం ఉన్నప్పుడు పైన తెలిపిన విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. తన వలన ఉమ్మడి అనంతపురం జిల్లాకు బి ఈ ఎల్ ఆర్ డడి సెంటర్ , సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ , సైనిక్ స్కూల్, ఐఐటి, తిరుపతి ఐఐఎస్ఇఆర్ తీసుకురావడం జరిగిందని దీని ద్వారా ఎంతో మంది విద్యార్థుల అవకాశాలు పొందారని బండ్లపల్లి మదన్మోహన్ రెడ్డి తెలిపారు . భవిష్యత్ తరాలకు మంచి చేయాలన్న సంకల్పంతోనే వీటి పైన అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించేందుకు అవసరమైన కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తలమల్ల సంజీవరెడ్డి , ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి నాగమణి, ఉపాధ్యాయులు విద్యార్థులు,ఆర్ ఏ డి ఎస్ అధ్యక్షులు బండ్లపల్లి మదనమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## వనస్థలిపురంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

వనస్థలిపురం: రంగారెడ్డి జిల్లా వనస్థలిపురంలో శుక్రవారం ఉదయం భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు.కేరళ చెందిన సుమేష్ డ్రగ్స్ విక్రయిస్తుండగా ఎల్ బి నగర్ కు ఎస్ఒటి పోలీసులు పట్టుకున్నారు. బెంగళూరు నుంచి ఎండిఎంఎ డ్రగ్స్ తీసుకొచ్చి అమ్ముతున్నాడు. గత కొంతకాలం నుంచి హైదరాబాద్ శివారు ప్రాంతంలో వాసులకు డ్రగ్స్ అమ్ముతున్నట్టు వెల్లడించారు. ప్రస్తుతం సుమేష్ ను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. ఎవరి వద్ద నుంచి తీసుకొచ్చి డ్రగ్స్ అమ్ముతున్న వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.



# అస్సాంలో 22 జిల్లాలను ముంచెత్తిన వరదలు..



గువాహటి: అస్సాం రాష్ట్రాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. భారీ వర్షాలకు వరదలు పోటెత్తడంతో రాష్ట్రం అతలాకుతలమవుతున్నది. రాష్ట్రంలోని 22 జిల్లాల్లో పరిస్థితి దయనీయంగా మారింది. ఇళ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఊర్లకు ఊర్లే చెరువులుగా మారిపోవడంతో దాదాపు 4లక్షల 96 వేల మంది వరదల్లో చిక్కుకుపోయారు.స్సాం స్టేట్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిప్రకారం.. బజలి, బక్సా, బార్పేట, బిశ్వనాథ్, చిరాంగ్, దర్రాంగ్, ధేమాజీ, ధుబ్రి, డిబ్రూగఢ్, గోలాఘాట్, హోజాయ్, కమ్రూప్, కోక్రార్ఘర్, లఖింపూర్, నాగావ్, నల్బరి, సోనిట్‌పూర్, తముల్‌పూర్ జిల్లాల్లోని 58 రెవెన్యూ సర్కిళ్లలో ఉన్న 1366 గ్రామాలు ముంపునకు గురయ్యాయి.బజలిలో సుమారు 2.60 లక్షల మంది, నల్బరీ జిల్లాలో 77,702 మంది, బార్‌పేట జిల్లాలో 65,221 మంది, బక్సాలో 24,023 మంది, లఖింపూర్ లో 25,613 మంది, తముల్‌పూర్‌లో 19,208 మంది, దర్రాంగ్‌లో 13,704 మంది, కోక్రాఝర్‌లో 6538 మంది ప్రభావితులయ్యారు. మరోవైపు వరదల కారణంగా 14,091.90 హెక్టార్లలో పంట నీటమునిగింది. 3,46,639 పెంపుడు జంతువులు కూడా వరదల వల్ల ప్రభావితమయ్యాయి.మరోవైపు ఎన్డీఆర్ఎఫ్ ఎస్డీఆర్ఎఫ్ ఫైర్, ఎమర్జెన్సీ సర్వీసెస్ వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతున్నారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. 11 వరద ప్రభావిత జిల్లాల్లో 83 పునరావాస శిబిరాలు, 79 సహాయ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సుమారు 14,035 మంది ప్రజలు పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు.

## యాదగిరిగుట్టకు మెడికల్ కళాశాల మంజూరు చేయండి: గొంగిడి సునీతా



యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్టకు మెడికల్ కళాశాలను మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని మంత్రుల నివాసంలో రాష్ట్ర ఆర్థిక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే యాదగిరిగుట్టకు 100 పడకల ఆస్పత్రి మంజూరు అయిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా మెడికల్ కలశాలను ఏర్పాటు చేయాలని కోరారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తుల రద్దీ విపరీతంగా పెరిగి పోయిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించారని ప్రభుత్వ విప్ తెలిపారు.

## భార్యకు క్యాన్సర్ నిర్ధారణ.. మనస్తాపంతో కుటుంబం ఆత్మహత్య



ఖమ్మం : భార్యకు క్యాన్సర్ నిర్ధారణ కావడంతో.. దిక్కుతోచని స్థితిలో మనస్తాపంతో కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కుమార్తెతో సహా దంపతులు చెట్టుకు ఉరేసుకున్నారు. ఈ విషాద ఘటన ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం కొత్త కారాయిగూడెంలో వెలుగు చూసింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తకారాయగూడేనికి చెందిన పోట్రు కృష్ణయ్య (40), సుహాసిని (35)లకు అమృత (19) అనే కుమార్తె ఉంది. సుహాసినికి నెలన్నర క్రితం ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో గర్భసంచికి శస్త్రచికిత్స చేశారు. అప్పుడు నమూనాలను పంపగా గురువారం క్యాన్సర్‌గా నిర్ధారణ అయింది. తిరువూరు వైద్యులను సంప్రదించగా కీమో థెరపీకి హైదరాబాద్ వెళ్లాలని సూచించారు. ఈ క్రమంలో ఆ ముగ్గురూ తీవ్ర మనస్తాపానికి గురయ్యారు.తిరువూరు నుంచి స్వగ్రామానికి వచ్చేటపుడు 3 స్టూళ్లు, తాడు కొనుగోలు చేసుకుని వచ్చారు. అనంతరం కొత్తకారాయిగూడెంలోని తమ మామిడితోటకు వారు చేరుకున్నారు. గురువారం రాత్రి అక్కడే మామిడిచెట్టుకు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. శుక్రవారం ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి సీఐ హనూక్, ఎస్సై సూరజ్ చేరుకుని పరిశీలించారు.

## జమ్ముకశ్మీర్ లో భారీ ఎన్ కౌంటర్.. నలుగురు ఉగ్రవాదులు హతం

జమ్ముకశ్మీర్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. కుప్వారా లో జరిగిన ఎన్ కౌంటర్ లో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు.కుప్వారాలోని మచల్ సెక్టార్ లో గల నియంత్రణరేఖ సమీపంలో పోలీసులు, ఆర్మీ అధికారులు శుక్రవారం సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్ లో నియంత్రణ రేఖ గుండా పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్




నుంచి భారత్ లోకి చొరబడేందుకు ప్రయత్నిస్తున్న నలుగురు ఉగ్రవాదులను భద్రతా సిబ్బంది గుర్తించి వారిపై కాల్పులు జరిపారు

## చెన్నై-ముంబై లోకమాన్య తిలక్ ఎక్స్ ప్రెస్ రైలు ఇంజిన్‌లో మంటలు



చెన్నై-ముంబై మధ్య నడిచే లోకమాన్య తిలక్ ఎక్స్ ప్రెస్ రైలు ఇంజిన్‌లో షార్ట్ షర్క్యూట్‌తో మంటలు రావడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. లోకో మోటివ్ కో-పైలట్ అప్రమత్తమై రైలు ఇంజిన్ నిలిపివేశారు. పవర్ కార్, రైలు ఇంజిన్ మధ్య ఎలక్ట్రిక్ లింక్ తెగిపోవడంతో స్వల్పంగా మంటలు వచ్చాయి. దీంతో పొగలు చిమ్మడంతో చెన్నై నగర పరిధిలోని వ్యాసార్పాడీ స్టేషన్ వద్ద రైలు నిలిచిపోయింది.సాయంత్రం 6.20 గంటలకు డాక్టర్ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ స్టేషన్ నుంచి లోక మాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరింది. అలా బయలుదేరిన కొద్ది సేపటికే మంటలు వచ్చాయి. దీంతో వ్యసార్పాడీ స్టేషన్ వద్ద రైలు అలా నిలిచిపోగానే ప్రయాణికులంతా భయాందోళనతో కిందకు దూకి దూరంగా పరుగులు తీశారు. దీనివల్ల దాదాపు అర్ధగంట సేపు రైలు ప్రయాణం ఆలస్యమైంది.దీనిపై రైల్వే అధికారులు వివరణ ఇచ్చారు. హెచ్‌ఓజీ కూపర్‌లో సమస్య వల్లే మంటలు వచ్చాయని తెలిపారు. ఇంజిన్, పవర్ కార్ మధ్య హెచ్‌ఓజీ కనెక్టర్ లో సమస్య వల్ల కేవలం పొగలు మాత్రమే వచ్చాయని, మంట వెలువడలేదని చెప్పారు. సమస్య పరిష్కరించిన తర్వాత రాత్రి 7.15 గంటలకు రైలు బయలుదేరి వెళ్లిందన్నారు.

## టైటాన్ సబ్ శకలాలను గుర్తించిన రోబో వెహికిల్ ఇదే..



న్యూయార్క్: కెనడాలోని న్యూఫౌండ్‌ల్యాండ్ తీరానికి సమీపంలో ఉన్న ప్రాంతంలో టైటాన్ సబ్అంతర్ పీడనంతో పేలిన విషయం తెలిసిందే. ఆ సబ్ శకలాలను కెనిడియన్ డీప్ ఎనర్జీకి చెందిన రోబో వెహికిల్ గుర్తు పట్టింది. రిమోట్ ఆపరేటింగ్ వెహికిల్‌గా దీన్ని పిలుస్తున్నారు. టైటానిక్ నౌక శకలాలకు దాదాపు 480 మీటర్ల దూరంలో పడి ఉన్న టైటాన్ సబ్‌మెర్సిబుల్ శకలాలను ఈ రోబో పసికట్టినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. టైటాన్‌ను సముద్ర ఉపరితలంపైకి తీసుకువచ్చే సామర్థ్యం ఈ రోబోకు ఉన్నట్లు తెలిపారు.రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్న కోస్టు గార్డులు రోబో ద్వారా సబ్‌కు చెందిన అయిదు మేజర్ భాగాలను గుర్తించినట్లు తెలుస్తోంది. ఆదివారం మిస్సైన మినీసబ్ కోసం అయిదు రోజుల పాటు గాలించారు. టైటాన్ కోసం దాదాపు 20 వేల చదరపు కిలోమీటర్ల మేర సముద్రాన్ని అన్వేషించాల్సి వచ్చింది. పీడనం వల్ల పేలుడు(ఇంప్లోజన్) జరిగి ఉంటుందని భావిస్తున్నారు. నిర్మాణంలో స్వల్ప లోపం ఉన్నా.. సముద్ర వత్తిడికి ఆ సబ్ పేలి ఉండే అవకాశాలు ఉన్నాయి. తేడా ఏమున్నా మిల్లీసెకండ్‌లోనే అది పేలిపోతుందని అంటున్నారు. సబ్‌లో ఏం జరుగుతుందో తెలియకముందే అందులో ఉన్నవాళ్లు జలసమాధి అయ్యే ఛాన్సు ఉంది.

## శివుడి వేషం.. మెడలో ఉన్న పాము కాటువేయడంతో వ్యక్తి మృతి

పాట్నా: దుర్గమ్మ వేడుకలో ఓ వ్యక్తి శివుడు లాగా వేషం వేసి అనంతరం మెడలో బతికి ఉన్న పామును చుట్టుకున్నాడు. పాము కాటువేయడంతో అతడు మృతి చెందిన సంఘటన బిహార్ రాష్ట్రం మెదపూర జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?. ఖుర్ధ గ్రామంలో మా దుర్గ దేవాలయంలో అఖండ అష్టమ్ అనే పండుగ జరుగుతోంది. ముఖేష్ అనే వ్యక్తి శివుడి లాగా వేషం వేశాడు. మెడలో పాము వేసుకొని నాట్యం చేస్తుండగా అతడిని కాటు వేసింది. ఈవెంట్ ఆర్గనైజర్ వెంటనే అతడిని స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలించారు. ముఖేష్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో సదార్ ఆస్పత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే ముఖేష్ చనిపోయాడు. అదే ఆస్పత్రి వద్ద మృతదేహాన్ని పడేసి ఘటనా స్థలం నుంచి ఈవెంట్ ఆర్గనైజర్ పారిపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని శవ పరీక్ష నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.



# డయాబెటిస్‌పై ఇవన్నీ అపోహలు మాత్రమే, నిజమని నమ్మొద్దు




డయాబెటిస్.. ఈ దీర్ఘకాళిక వ్యాధి బారిన పడితే దీన్ని వదిలించుకోవడం చాలా కష్టం. ఈ మధ్య చాలా మంది మధుమేహం బారిన పడుతున్నారు. దీన్ని నియంత్రణలో ఉంచుకోవడానికి రోగులు చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. జీవితాంతం తీవ్ర ఇబ్బంది పెట్టే ఈ వ్యాధి రాకుండా జాగ్రత్త పడాలంటే ముందుగానే దీని గురించి అవగాహన పెంచుకోవాలి. అలాగే ఈ వ్యాధి పట్ల నెలకొన్న అపోహల గురించి తెలుసుకోవడం కూడా ముఖ్యమే. మరి ఈ అపోహలేవో ఇప్పుడు తెలుసుకుందాం. చక్కెర తినకపోతే డయాబెటిస్ రాదు! అధిక చక్కెర తీసుకోవడం హానికరం కానీ ఇది డయాబెటిస్ కు దారి తీసే ఏకైక కారణం అని చెప్పడం తప్పు. టైప్ 1 మధుమేహం జెనిటిక్స్, ఇతర కారకాల వల్ల వస్తుంది. టైప్ - 2 మధుమేహం పేలవమైన లైప్ స్టైల్ వల్ల వస్తుంది. కేలరీలు అధికంగా ఉండే ఆహారం బరువు పెరగడానికి కారణం అవుతుంది. అధిక బరువు ఉండడం వల్ల టైప్ - 2 మధుమేహం వచ్చే అవకాశం పెరుగుతుంది ఇండియన్ టాయిలెట్ యా వెస్ట్రన్ టాయిలెట్.. మలబద్ధకం, పైల్స్ సమస్య రావొద్దంటే ఏది వాడాలి?ఇండియన్ టాయిలెట్ యా వెస్ట్రన్ టాయిలెట్.. మలబద్ధకం, పైల్స్ సమస్య రావొద్దంటే ఏది వాడాలి? మధుమేహం వస్తే ప్రాణాలేం పోవు! అలాగే మధుమేహం ప్రాణాంతకం కాదనే ఓ అపోహ ఉంటుంది. కానీ ఏ రకమైన మధుమేహం అయినా సరిగా నియంత్రణలో ఉంచుకోకపోతే ప్రాణాలకే ముప్పు రావచ్చు. ఆయుష్ష తగ్గి జీవితం నరకంగా మారవచ్చు. లావుగా ఉన్న వాళ్లకే డయాబెటిస్ వస్తుంది! లావుగా ఉన్న వాళ్లకి డయాబెటిస్ ఎక్కువగా వస్తుందని అనుకుంటారు. కానీ సన్నగా ఉన్న వారు కూడా చక్కెర వ్యాధి బారిన పడతారు ఊబకాయం అనేది టైప్ - 2కి లేదా ఇతర డయాబెటిస్ కు ప్రత్యక్ష కారణం కాదు. కానీ ఈ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే సరైన బరువును మెయింటైన్ చేయాలి. అలాగే తప్పనిసరిగా వ్యాయామం చేస్తే మంచిది. సరైన వ్యాయామం, సరైన ఆహారం తీసుకోవడం వల్ల వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవచ్చు. వైద్యుల సూచన మేరకు మధుమేహ వ్యాధి గ్రస్తులు పలు రకాల పండ్లను తినొచ్చు. డయాబెటిస్ ఉన్న వాళ్లు వ్యాయామం చేయకూడదు! అన్ని రకాల మధుమేహం ఒకటేనని చాలా మంది భావిస్తారు. అన్నిటికీ ఒకే చికిత్స అని అనుకుంటారు. కానీ అది తప్పు. ఇక టైప్ 1, టైప్ 2, గెస్టేషనల్ డయాబెటిస్ వంటి రకరకాల మధుమేహ వ్యాధులు చాలా మందిని ప్రపంచ వ్యాప్తంగా వేధిస్తున్నాయి. టైప్ - 2 డయాబెటిస్ మన దేశంలో చాలా కామన్ అయిపోయింది. ఎక్కువ మంది ఈ వ్యాధతోనే బాధపడుతున్నారు. వెల్లుల్లిపాయలు, లవంగాలు ఇలా తింటే బెడ్‌పై రెండింతలు రాణించొచ్చు..వెల్లుల్లిపాయలు, లవంగాలు ఇలా తింటే బెడ్‌పై రెండింతలు రాణించొచ్చు.. ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా ఈ వ్యాసాన్ని రాయడం జరిగింది. కచ్చితత్వానికి, విశ్వసనీయతకు ఎలాంటి హామీ ఇవ్వడం లేదు. ఃనీశ్రీటబనిఎ ఎవశ్రీబీణబీ ఈ వ్యాసానికి సంబంధించిన ఏ విషయాన్నీ నిర్ధారించడంలేదు. ఈ వ్యాసం ఉద్దేశం సమాచారం అందించడం మాత్రమే. ఏదైనా పాటించే ముందు సంబంధిత నిపుణుల సలహా తీసుకోగలరు.

## ఈ కారణంగా, మీకు జుట్టు గుత్తులుగా రాలిపోవచ్చు... దాన్ని నివారించడానికి 'ఇది' ప్రయత్నించండి!

ఒత్తిడి మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని మనందరికీ తెలుసు. అయితే ఇది జుట్టు రాలే సమస్యలను కూడా కలిగిస్తుందని మీకు తెలుసా? సాధారణంగా, జుట్టు రాలడం అనేది ప్రతి ఒక్కరికీ సాధారణ సమస్య. ప్రతి ఒక్కరూ కొన్నిసార్లు ఒత్తిడికి గురికావడం సాధారణం, అది పని లేదా కుటుంబం. ఆ సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రయత్నించండి. అవును, ఒత్తిడి మీ మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది లేదా మీ నిద్ర విధానాలను ప్రభావితం చేస్తుంది. ఒత్తిడి మీ జుట్టు ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి!తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి! మీరు జుట్టు రాలడం సమస్యను ఎదుర్కొంటుంటే, జుట్టును తిరిగి పెంచడంలో మీకు సహాయపడే కొన్ని హోం రెమెడీస్ ఇక్కడ ఉన్నాయి. ఒత్తిడి వల్ల వచ్చే జుట్టు రాలడాన్ని తగ్గించి, జుట్టు తిరిగి పెరగాలంటే ఏం చేయాలో ఈ కథనంలో తెలుసుకోండి. ఒత్తిడి మరియు జుట్టు నష్టం జుట్టు రాలడం అనేది అనేక విధాలుగా ఒత్తిడికి సంబంధించినదని తెలిస్తే మీరు ఆశ్చర్యపోవచ్చు. ఒత్తిడిఅనే పరిస్థితిని కలిగిస్తుంది. ఇది ఒక రకమైన జుట్టు రాలడాన్ని సూచిస్తుంది. ఇది చాలా నెలలు జుట్టు రాలడానికి దారితీస్తుంది. అలోపేసియా అరేటా అలోపేసియా అరేటా అనేది తలపై మరియు శరీరంలోని ఇతర భాగాలపై జుట్టు రాలడానికి కారణమవుతుంది. ఒత్తిడి స్వయం ప్రతిరక్షక ప్రతిచర్యను ప్రేరేపిస్తుంది కాబట్టి, ఇది మీ జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఏ రాశివారు ఏ విషయాల్లో ఒత్తిడికి గురవుతారంటే?ఏ రాశివారు ఏ విషయాల్లో ఒత్తిడికి గురవుతారంటే? ఒత్తిడి కొన్ని రకాల జుట్టు రాలడాన్ని పెంచుతుంది. మీకు ఆండ్రోజెనెటిక్ అలోపేసియా (మగ లేదా ఆడ బట్టతల) లేదా పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (ఖఅూా) వంటి హార్మోన్ లేదా జన్యు సంబంధిత సమస్య ఉంటే, ఒత్తిడి పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. జుట్టును పాడు చేస్తుంది పెరిగిన ఒత్తిడి మీ జుట్టుకు హాని కలిగిస్తుంది. ఒత్తిడికి గురైనప్పుడు, మీరు మీ జుట్టును జాగ్రత్తగా చూసుకోరు. అలాగే జుట్టును లాగడం లేదా కట్టుకోవడం వల్ల జుట్టు మరింత దెబ్బతింటుంది. జుట్టు రాలడానికి దారితీసే ఇలాంటి ప్రవర్తనలకు దూరంగా ఉండాలి. కానీ, జుట్టు రాలడం అంతా ఒత్తిడికి సంబంధించినది కాదని నిపుణుడు పేర్కొన్నాడు. ఇతర అంతర్లీన వైద్య పరిస్థితులు లేదా జన్యుపరమైన అంశాలు కూడా మీ జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు. పురుషుల్లో వీర్యకణాల సంఖ్య తగ్గడానికి వీటిలో ఏదైనా ఒక కారణం కావచ్చు...!పురుషుల్లో వీర్యకణాల సంఖ్య తగ్గడానికి వీటిలో ఏదైనా ఒక కారణం కావచ్చు...! ఇంటి నివారణలు ఒత్తిడి-ప్రేరిత జుట్టు నష్టం కోసం ఖచ్చితమైన చికిత్స లేదు. కానీ జుట్టు రాలడానికి చికిత్సలు మరియు ఇంటి నివారణలు ఉన్నాయి. అవి మీ జుట్టు యొక్క స్థితిని మెరుగుపరచడంలో సహాయపడతాయి మరియు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తాయి. కొబ్బరి నూనె ఉపయోగించండి కొబ్బరి నూనెలో కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. అవి జుట్టుకు పోషణ మరియు తేమను అందిస్తాయి. మరియు ఇందులోని యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలు మీ శిరోజాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. పొడి లేదా దెబ్బతిన్న జుట్టు ఉన్న మహిళలు కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. నూనెను జుట్టు మరియు తలకు పట్టించి, కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై తేలికపాటి షాంపూతో జుట్టును కడగాలి. హెయిర్ డ్యామేజ్ తీవ్రతను బట్టి వారానికి ఒకటి లేదా రెండు సార్లు ఇలా చేయవచ్చు. కలబంద కలబందలో ఎంజైమ్‌లు ఉన్నాయి, ఇవి ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో మరియు స్కాల్ప్‌కు ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. సెన్సిటివ్ లేదా డ్రై స్కాల్ప్ ఉన్న మహిళలు కలబంద జెల్‌ను సహజ కండీషనర్‌గా ఉపయోగించవచ్చు. జెల్‌ను జుట్టు మరియు తలకు అప్లై చేసి, 10 నుండి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై తేలికపాటి షాంపూని ఉపయోగించి జుట్టును కడగాలి. కనీసం వారానికి ఒకసారి ఇలా చేయండి. అర్గన్ నూనె ఆర్గాన్ నూనెలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు దెబ్బతినకుండా కాపాడుతుంది మరియు ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. పొడి లేదా పొడి జుట్టు ఉన్న మహిళలు ఆర్గాన్ నూనెను లీవ్-ఇన్ కండీషనర్‌గా ఉపయోగించవచ్చని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. జుట్టు చివర్లకు కొద్ది మొత్తంలో నూనె రాయండి, నెత్తిమీద చర్మాన్ని నివారించండి మరియు



కావలసినప్పుడు జుట్టును విడదీయండి. ఉల్లిపాయ రసం ఉల్లిపాయ రసంలో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు మూలాలకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. ఉల్లిపాయ రసాన్ని ఉపయోగించడానికి, కొన్ని ఉల్లిపాయ ముక్కలను కలపండి మరియు రసం తీయండి. దీన్ని నేరుగా మీ తలకు పట్టించి 30 నిమిషాల తర్వాత కడిగేయండి. స్కాల్ప్ మసాజ్ అనేది ఒత్తిడిని తగ్గించడానికి మరియు మీ జుట్టు మూలాలకు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడే గొప్ప మార్గం. ఇది మీ జుట్టుకు పోషణను అందిస్తుంది మరియు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలకు సమతుల్య ఆహారం చాలా అవసరం, కాబట్టి మీ ఆహారంలో తగినంత ప్రోటీన్, విటమిన్లు మరియు ఖనిజాలు ఉన్నాయని నిర్ధారించుకోండి.

## విదేశీయులకు వింతగా అనిపించే మన దేశ ఆచారాలు

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు కుల, మతాలతో సంబంధం లేకుండా వారి వారి సాంప్రదాయాలను, ఆచారాలను పాటిస్తుంటారు. అందులో కొన్ని మనకు చాలా వింతగా, విచిత్రంగా అనిపిస్తుంటాయి. కొన్ని ఆచారాలు చూస్తే ఇదేంటి ఇలా చేస్తున్నారు అని మనసులో అనిపిస్తుంది. అవి పాటించే వారికి కొత్తగా అనిపించకపోయినా, కొత్తగా చూసే వారికి వింతగా అనిపించడం సహజం. అలాంటి కొన్ని భారతీయ ఆచారాలను విదేశీయులు చూస్తే వింతగా ఫీలవ్వడం పక్కా. విదేశీయులకు వింతగా అనిపించే మన దేశ ఆచారాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.కాళ్లను తాగి ఆశీస్సులు తీసుకోవడం: భారత దేశ వ్యాప్తంగా పాటించే ఆచారం ఇది. పెద్దల ఆశీస్సులు తీసుకోవడానికి వంగి వారి కాళ్లకు తాకుతాం. వాళ్లు మన తలపై చేయి పెట్టి దీవిస్తుంటారు. పెద్దలకు మనం ఇచ్చే గౌరవం కూడా. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఇలా కాళ్లు తాకి ఆశీర్వాదాలు అడుగుతాం. అయితే విదేశాల్లో ఇలా పెద్దలను ప్రత్యేకంగా గౌరవించే ఆచారం ఉండదు. మరి ఇది వారికి వింతగానే అనిపిస్తుంది కదా.. పెద్దలను పిలిచేటప్పుడు బంధుత్వం కలపడం: పెద్దలను పిలిచేటప్పుడు అంకుల్, ఆంటీ, తాత అంటూ సంబోధిస్తూ పిలవడం మనకు చాలా సహజం. వారితో ఎలాంటి బంధుత్వం లేకపోయినా, వారిని చూడటం అదే తొలిసారి అయినప్పటికీ అలా అంకుల్, ఆంటీ అని పిలవడం మనకు చిన్నప్పటి నుంచి అలవాటైన పిలుపు. తల్లిదండ్రులతో కలిసి ఉండటం: చాలా దేశాల్లో తల్లిదండ్రులతో కలిసి ఒకే ఇంట్లో ఉండటం అనేది ఉండదు. ఒక వయస్సు వచ్చాక పిల్లలు ఇల్లు వదిలి వెళ్లిపోతుంటారు. ప్రత్యేక సందర్భాల్లో, శుభకార్యాల వేళ మాత్రమే అందరూ కలుస్తుంటారు. భారత్ లో మాత్రం తల్లిదండ్రులతో కలిసి జీవించడం సహజం. నీటితో శుభ్రం చేసుకోవడం: చాలా దేశాల్లో టాయిలెట్‌కు వెళ్తే టాయిలెట్ పేపర్ వాడి శుభ్రం చేసుకుంటారు. భారత్ లో మాత్రం నీటిని వాడతారు. ఇక్కడ పేపర్లు వాడటం వింత, అక్కడి వారికి నీటిని వాడి శుభ్రం చేసుకోవడం వింత. కుల విధానం: భారత్ లో ఎన్నో మతాలు, ఆ మతాల్లో వివిధ కులాలు. విదేశాల్లో క్లాస్ సిస్టమ్ ఉంటుంది. కానీ క్యాస్ట్ సిస్టమ్ ఉండదు. మన దగ్గరు స్థాయి భేదం ఉండదు కానీ, కుల భేదం ఉంటుంది. పెద్దలు కుదిర్చిన పెళ్లిళ్లు: పెద్దలు పెళ్లి కుదర్చడం మన దగ్గర చాలా



సహజం. అయితే విదేశాల్లో కాదు. ఇంట్లో నుంచి బయటకు వచ్చిన పిల్లలు ఎవరికి నచ్చిన వారిని వాళ్లు చేసుకుంటారు. పెళ్లికి తల్లిదండ్రులను అతిథులుగా ఆహ్వానిస్తారు. ఈ మధ్య కాలంలో ప్రేమ పెళ్లిళ్లు పెరిగినప్పటికీ.. కుటుంబసభ్యుల అనుమతి కోసం ప్రయత్నించడం సహజం. ప్రేమ పెళ్లి కూడా పెద్దలకు నచ్చాలని భావిస్తాం. వాళ్లు ఒప్పుకుంటారా, లేదా అనేది వేరే విషయం. డ్రై డే: మన దగ్గర గాంధీ జయంతి రోజు, పెద్ద పెద్ద పండగల రోజు ప్రభుత్వ సెలవు ప్రకటిస్తుంది. కానీ ఆరోజు వైన్ షాపులకు కూడా సెలవు ఇస్తుంది. పబ్లిక్ హాలిడే రోజుల్లో మద్య నిషేధం మన దగ్గరే ఉంటుంది.

## ఇక నుంచి జుట్టు తడిగా ఉన్నప్పుడు ఈ తప్పులు చేయకండి...లేకపోతే త్వరలో బట్టతల వచ్చేస్తుంది...



జుట్టు సంరక్షణ చేయడం అంత తేలికైన పని కాదు. ముఖ్యంగా నేటి బిజీ జీవనశైలి, చెడు వాతావరణం మరియు కాలుష్యం జుట్టు ఆరోగ్యం మరియు పెరుగుదలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. దీని వల్ల చాలా మంది జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు. జుట్టు రాలిపోయే సమస్యకు చాలా కారణాలున్నాయి. అంతే కాకుండా మనం చేసే కొన్ని పొరపాట్లు కూడా జుట్టుపై ప్రభావం చూపుతాయి. చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడు దువ్వెనను ఉపయోగిస్తారు. తడి జుట్టు అత్యంత బలహీనంగా ఉంటుందని మనందరికీ తెలుసు. తడి జుట్టుతో మనం తెలియకుండా చేసే తప్పులు జుట్టును దారుణంగా డ్యామేజ్ చేస్తాయి. ఆ తప్పులు ఏమిటో ఈ కథనంలో మీకు అందించాము. అది చదివి తెలుసుకొని మళ్ళీ ఆ తప్పులు చేయకండి. తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి!తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి! తడి జుట్టు దువ్వడం చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడే దువ్వుకుంటారు. ఇలా తడి జుట్టు మీద దువ్వెన వాడితే వెంట్రుకలు ఎక్కువగా పాడవుతాయి. కాబట్టి మీరు మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మరియు జుట్టు రాలడాన్ని నివారించాలనుకుంటే, దువ్వే ముందు జుట్టు పూర్తిగా ఆరిపోయే వరకు వేచి ఉండండి. బన్ ఆర్ పోనీటైల్ చాలా మంది మహిళలు తలస్నానం చేసిన తర్వాత జుట్టును గట్టిగా కట్టుకుంటారు. ముఖ్యంగా పనికి వెళ్లే మహిళలు ఇలాంటి తప్పులు ఎక్కువ చేస్తుంటారు. తడి జుట్టును అల్లినప్పుడు, జుట్టు మరింత దెబ్బతింటుంది. కాబట్టి మళ్లీ ఈ తప్పు చేయవద్దు. లేదంటే జుట్టు గుబ్బలుగా రాలిపోతుంది. ఈ కారణంగా, మీకు జుట్టు గుత్తులుగా రాలిపోవచ్చు... దాన్ని నివారించడానికి 'ఇది' ప్రయత్నించండి!ఈ కారణంగా, మీకు జుట్టు గుత్తులుగా రాలిపోవచ్చు... దాన్ని నివారించడానికి 'ఇది' ప్రయత్నించండి! జుట్టు రుద్దడం తలస్నానం చేసిన తర్వాత మేము తరచుగా టవల్ తో జుట్టును ఆరబెట్టుకుంటాము. అయితే ఇకపై మీ జుట్టును అలా ఊడదీయకండి. ఎందుకంటే దీని వల్ల ఎక్కువ పగుళ్లు మరియు చిక్కులు ఏర్పడతాయి. మీరు మీ జుట్టును ఆరబెట్టాలనుకుంటే, మెత్తటి గుడ్డతో ఆరబెట్టండి. హెయిర్ డ్రైయర్ ఉపయోగించడం ఈ రోజుల్లో, చాలా మంది తమ జుట్టును ఆరబెట్టడానికి వారి ఇళ్లలో హెయిర్ డ్రయ్యర్‌ను కలిగి ఉన్నారు. జుట్టు ఆరబెట్టేది తడి జుట్టును ఆరబెట్టడానికి. కానీ ఈ హెయిర్ డ్రైయర్ నుండి వెలువడే వేడి గాలి బలహీనమైన స్థితిలో ఉన్న తడి జుట్టును దెబ్బతీస్తుంది. కాబట్టి వీలైనంత వరకు జుట్టును సహజంగా ఆరబెట్టండి. తడి జుట్టుతో నిద్రపోకూడదు చాలా మంది రాత్రిపూట స్నానం చేస్తారు. అలా తలస్నానం చేసే వారు పూర్తిగా ఆరకుండా తడి జుట్టుతో నిద్రపోతారు. మీరు ఇలా తడి జుట్టుతో నిద్రపోతే, దిండు ఎక్కువగా రుద్దుతుంది, తద్వారా అధిక జుట్టు డ్యామేజ్ అవుతుంది. తడి జుట్టు మీద హెయిర్‌స్ప్రేని నివారించండి తడి జుట్టు మీద ఎప్పుడూ ఉపయోగించకూడని ఉత్పత్తులలో ఇది ఒకటి. మీరు తడి జుట్టుపై హెయిర్‌స్ప్రేని ఉపయోగించినప్పుడు, ఫలితం కరకరలాడే, పొరలుగా ఉండే జుట్టు మరియు మీరు కోరుకునేది కాదు. కాబట్టి, ఆశించిన ఫలితాన్ని పొందడానికి హెయిర్‌స్ప్రేని వర్తించే ముందు మీ జుట్టు పూర్తిగా పొడిగా ఉందని నిర్ధారించుకోండి.

## లాలాజలంతో ప్రెగ్నెన్సీ టెస్ట్, ఉమ్మితో అమ్మతనం తెలుసుకోవచ్చు

ఇప్పటి వరకు ప్రెగ్నెన్సీ టెస్ట్ చేయించుకోవాలంటే మెడికల్ షాపుల్లో అందుబాటులో ఉండే ప్రెగ్నెన్సీ కిట్లతో యూరిన్ డ్రాప్ వేసి తెలుసుకునే సౌకర్యం ఉండేది. దాంతో పాటు రక్త పరీక్ష ద్వారా కూడా ప్రెగ్నెన్సీ టెస్ట్ చేయించుకోవచ్చు. తాజాగా శాస్త్రవేత్తలు నోటి లాలాజలంతో




ప్రెగ్నెన్సీ టెస్ట్ చేసుకునేలా వైద్యరంగంలో విప్లవాత్మకమైన కిట్ ను ఆవిష్కరించారు. ఈ కింట్ తాజాగా యూకేలో, ఐర్లాండ్ లో అందుబాటులోకి వచ్చింది. మరింత తేలికగా పరీక్ష చేసుకునే వీలు: ఇలా లాలాజలంతో ప్రెగ్నెన్సీ టెస్ట్ చేసుకునే కిట్ రావడం ప్రపంచంలోనే ఇది తొలిసారి. ఇప్పటి వరకు మూత్రం లేదా రక్తంతోనే ప్రెగ్నెన్సీ వచ్చిందో లేదో నిర్ధారించేవారు. ఈ కొత్త కిట్ అందుబాటులోకి రావడంతో మరింత తేలికగా ప్రెగ్నెన్సీ టెస్ట్ చేసుకునే అవకాశం వచ్చింది. ఇది సాంప్రదాయ పరీక్షలకు ప్రత్యామ్నాయంగా మారబోతోందని సదరు సంస్థ చెబుతోంది. ఈ రాశుల వాళ్లు రొమాన్స్ లో కింగులు, క్వీనులు - అలాంటి వారిని పెళ్లి చేసుకుంటే జీవితం సూపరో సూపర్!ఈ రాశుల వాళ్లు రొమాన్స్ లో కింగులు, క్వీనులు - అలాంటి వారిని పెళ్లి చేసుకుంటే జీవితం సూపరో సూపర్! జెరూసలేంకు చెందిన స్టార్టప్ కంపెనీ తయారీ: ఈ ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్ ను జెరూసలేంకు చెందిన సాలిగ్నోస్టిక్స్ అనే స్టార్టప్ కంపెనీ అభివృద్ధి చేసింది. ఇది కరోనా టెస్టింగ్ కిట్లను తయారు చేయడానికి ఉపయోగించే సాంకేతికతపై ఆధారపడి తయారు చేసినట్లు కంపెనీ పేర్కొంది. ఈ ప్రత్యేకమైన కిట్ ను ఎప్పుడైనా, ఎక్కడైనా సులభంగా వాడే వీలు ఉంటుంది. ఈ కిట్ ను తయారు చేసిన సంస్థ దాదాపు 300 మందిపై క్లినికల్ ట్రయల్స్ చేసినట్లు వెల్లడించింది. 5 నుంచి 15 నిమిషాల్లోనే ఈ కిట్ ఫలితం చూపిస్తుందని తయారీ సంస్థ వెల్లడించింది. ఈయూలో మార్కెట్ కోసం ఇప్పటికే అనుమతి లభించగా.. ఎఫ్‌డీఏ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపింది. థర్మామీటర్‌లా నోట్లో పెట్టుకుంటే చాలు: ఈ ప్రెగ్నెన్సీ కిట్ ను థర్మామీటర్ లా నోట్లు పెట్టుకోవాలి. కింట్ లో వచ్చే స్టిక్ ను నోట్లో పెట్టుకుని కాసేపు ఉంచితే అది లాలాజలాన్ని సేకరిస్తుంది. ఆ తర్వాత దానిని ప్లాస్టిక్ ట్యూబ్ కు బదిలీ చేస్తుంది. అక్కడ బయోకెమికల్ రియాక్షన్ జరుగుతుంది. అనంతరం ఫలితాన్ని వెల్లడిస్తుంది. పిండం అభివృద్ధి చెందడానికి గర్భశయాన్ని సిద్ధం చేయడంలో సహాయపడే ప్రత్యేకమైన హార్మోన్ అయిన హ్ఞఅఉ(హ్యూమన్ కోరియోనిక్ గోనాడోట్రోపిన్)ని గుర్తించే సాంకేతికతపై ఈ పరీక్ష ఆధారపడి ఉంటుందని సాలిగ్నోస్టిక్స్ కంపెనీ వెల్లడించింది. కచ్చితత్వం ఎంతంటే..: లాలాజలంతో ప్రెగ్నెన్సీ నిర్ధారించే ఈ కిట్ 95 - 97 శాతం కచ్చితత్వంతో ఫలితాన్ని చూపిస్తుందని తయారీ కంపెనీ పేర్కొంది. సాధారణ యూరిన్ ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్లు 99 శాతం కచ్చితత్వంతో ఫలితాన్ని చూపిస్తుంది. అయితే ఈ యూరిన్ ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్ల కచ్చితత్వం.. ఏ సమయంలో టెస్ట్ చేసుకుంటున్నారు అనే దానిపై ఆధారపడి ఉంటుంది.

# ధోనీ నాయకత్వంలో చివరి ఐసీసీ టైటిల్.. 'ఛాంపియన్స్'కు పదేళ్లు



టీమ్ఇండియా చివరి సారిగా ఐసీసీ ట్రోఫీని ముద్దాడి నేటికి పదేళ్లవుతోంది. 2013లో ధోనీ నాయకత్వంలోని భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఇంగ్లాండ్‌ను ఓడించి విజేతగా నిలిచింది.తాజాగా యాషెస్ సిరీస్‌లో తొలి టెస్టు జరిగిన ఎడ్జ్‌బాస్టన్ వేదికగానే ఛాంపియన్స్ ట్రోఫీ - 2013 ఫైనల్ జరిగింది. సొంత మైదానంలోనే ఇంగ్లాండ్‌ను మట్టికరిపించి నెగ్గడం విశేషం. దీంతో వన్డే, టీ20, ఛాంపియన్స్ ట్రోఫీలను నెగ్గిన భారత సారథిగా ధోనీ అరుదైన ఘనత సాధించాడు.ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఇంగ్లాండ్‌తో చివరి బంతి వరకూ పోరాడి మరీ భారత్ విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 129/7 స్కోరు మాత్రమే చేసింది. అప్పటి యువ క్రికెటర్లు విరాట్ కోహ్లీ (43), రవీంద్ర జడేజా (33)తోపాటు శిఖర్ ధావన్ (31) రాణించారు. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ ఎంఎస్ ధోనీ డకౌట్‌గా పెవిలియన్‌కు చేరాడు. విరాట్ - జడ్డూ కలిసి ఆరో వికెట్‌కు 47 పరుగులు జోడించారు. భారత్ నిర్దేశించిన 130 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన ఇంగ్లాండ్‌ను ఉమేశ్ తొలి దెబ్బ కొట్టాడు. కుక్‌ను ఔట్ చేసి శుభారంభం ఇచ్చాడు. ఆ తర్వాత అశ్విన్, జడేజా, ఇషాంత్ స్వల్ప విరామాల్లో వికెట్లు తీస్తూ ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచారు. చివరి ఓవర్‌లో 15 పరుగులు అవసరం కాగా.. అశ్విన్ అద్భుతంగా బౌలింగ్ వేసి 9 పరుగులే ఇచ్చాడు. దీంతో 124/8 స్కోరుకే పరిమితమైన ఇంగ్లాండ్ 5 పరుగుల తేడాతో ఓడింది.అయితే, ఛాంపియన్స్ ట్రోఫీని గెలిచిన తర్వాత ఇప్పటి వరకు మరో కప్‌ను భారత్ సొంతం చేసుకోలేకపోయింది. 2015, 2019 ప్రపంచకప్‌లో సెమీస్‌కు చేరినప్పటికీ కప్‌ను సాధించడంలో విఫలమైంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు రెండుసార్లు దూసుకెళ్లిన టీమ్ఇండియా.. విజేతగా మాత్రం నిలవలేకపోయింది. ఈ ఏడాదే భారత్ వేదికగానే వన్డే ప్రపంచకప్ 2023 ప్రారంభం కానుంది. ఇందులోనైనా గెలిచి పదేళ్ల నిరీక్షణకు తెరదించాలని అభిమానులు ఎదురు చూస్తున్నారు.

# ధోని నమ్మకం నిలబెట్టిన ప్రపంచకప్ విజేత, 2 సార్లు ఐపీఎల్ 'విన్నర్'.. ఇప్పుడు పోలీస్ ఆఫీసర్!






మనం అనుకున్న కెరీర్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్నామని భావిస్తున్న తరుణంలో.. ఒక్కోసారి అనూహ్య రీతిలో జీవితం మలుపు తిరుగుతుంది. నీ మజిలీ ఇది కాదు..ఇంకేదో ఉందనే సంకేతాలు ఇస్తుంది. అందుకు తగ్గట్లుగానే మనం కూడా మారాల్సి ఉంటుంది. టీ20 ప్రపంచకప్-2007 టీమిండియా 'హీరో' జోగీందర్ శర్మ జీవితంలో ఇలాగే జరిగింది.మొట్టమొదటి విజేతగా భారత్2007లో పొట్టి ఫార్మాట్‌లో ప్రవేశపెట్టిన వరల్డ్‌కప్ టోర్నీలో ధోని సేన ఫైనల్‌కు చేరుకుంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో తుదిపోరులో తలపడింది. సౌతాఫ్రికాలోని జొహన్నస్‌బర్గ్‌లో ఉన్న ది వాండరర్స్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో దాయాదిని మట్టికరిపించింది.ఆఖరి నిమిషం వరకు తీవ్ర ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో ధోని సేన 5 పరుగుల తేడాతో పాక్‌ను ఓడించి తొట్టతొలి టీ20 ప్రవకంచవ్ విజేతగా నిలిచింది. ఏమాత్రం అంచనాలు లేకుండా బరిలోకి దిగిన టీమిండియా ఈ మేరకు సరికొత్త చరిత్ర సృష్టించి రికార్డుల్లోకెక్కింది.ఇక ఈ మ్యాచ్‌లో ఏమాత్రం అనుభవం లేని జోగీందర్ శర్మకు ఆఖరి ఓవర్లో ధోని బంతినివ్వడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే, అతడు ఏమాత్రం తడబడలేదు. పాక్ గెలవాలంటే నాలుగు బంతుల్లో 6 పరుగులు అవసరమైన వేళ తెలివిగా బౌలింగ్ చేశాడు.అతడి బౌలింగ్‌లో పాక్ క్రికెటర్ మిస్బా ఉల్ హక్ స్కూప్ షాట్ ఆడగా.. శ్రీశాంత్ అద్భుత రీతిలో క్యాచ్ అందుకున్నాడు. దీంతో భారత్‌కు చిరస్మరణీయ విజయం దక్కింది. ఈ క్రమంలో ధోని జట్టులో భాగమై విన్నింగ్ వికెట్ తీసిన జోగీందర్ శర్మకు మంచి పేరు వచ్చింది. ఈ మ్యాచ్‌లో అతడు మొత్తంగా 3.3 ఓవర్లు బౌలింగ్ చేసి 20 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు.ఇక ఆ మరుసటి ఏడాది.. ఐపీఎల్‌లో ధోని సారథ్యంలోని చెన్నై సూపర్‌కింగ్స్‌కు ప్రాతినిథ్యం వహించాడు జోగీందర్. 2008- 2012 వరకు అదే ఫ్రాంఛైజీతో కొనసాగాడు. 2010, 2011లో సీఎస్‌కే ట్రోఫీ గెలిచిన సందర్భాల్లో భాగమయ్యాడు.1983, అక్టోబరు 23న హర్యానాలో జన్మించిన ఈ బ్యాటింగ్ ఆల్‌రౌండర్ జోగీందర్ శర్మ ప్రస్తుతం పోలీస్ అధికారిగా పనిచేస్తున్నారు. టీమిండియా టీ20 ప్రపంచకప్ హీరోగా నిలిచిన జోగీందర్‌ను హర్యానా ప్రభుత్వం ఈ మేరకు సముచిత గౌరవంతో సత్కరించింది.ప్రస్తుతం ఆయన డిప్యూటీ సూపరింటెండెంట్ హోదాలో ఉన్నట్లు సమాచారం. కాగా కోవిడ్ విజృంభణ సమయంలో జోగీందర్ ఫ్రంట్‌లైన్ వర్కర్‌గా హిసార్‌లో సేవలు అందించారు కూడా! కాగా జోగీందర్ 2007లో ఆడిన ప్రపంచకప్ టోర్నీలో ఫైనల్ మ్యాచే జోగీందర్ ఆడిన చివరి అంతర్జాతీయ టీ20 కూడా!!ఇక టీమిండియా తరఫున మొత్తంగా 4 వన్డేలు, 4 టీ20లు ఆడిన జోగీందర్.. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 289 వికెట్లు తీయడంతో పాటు 2689 పరుగులు చేశారు. అంతర్జాతీయ కెరీర్‌లో వన్డేల్లో ఒకటి, టీ20లలో నాలుగు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నారు. రైట్‌ఆర్మ్ పేసర్ అయిన జోగీందర్ 2007లో చివరి అంతర్జాతీయ మ్యాచ్.. 2011లో ఆఖరి ఐపీఎల్ మ్యాచ్ ఆడారు.



# ధోనీ వల్లే నేను ఈ స్థాయికి: దూబే




హైదరాబాద్,.: చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ సలహాలు, సూచనల వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నట్లు యువ ఆల్‌రౌండర్ శివమ్ దూబే పేర్కొన్నాడు. ఇటీవల జరిగిన 16వ సీజన్ ఐపీఎల్‌లో చెన్నై విజేతగా నిలువడంలో దూబే కీలకంగా వ్యవహరించాడు. కీలకమైన మిడిలార్డర్‌లో భారీ షాట్లతో విరుచుకుపడుతూ జట్టుకు విజయాలందించాడు. 'పరిమ్యాచ్ స్పోర్ట్స్'కు బ్రాండ్‌మాస్టర్‌గా ఎంపికైన దూబే గురువారం హైదరాబాద్‌కు విచ్చేశాడు.ఈ సందర్భంగా దూబే మాట్లాడుతూ 'గత ఐపీఎల్ సీజన్ అద్భుతంగా సాగింది. చెన్నై జట్టుతో ఈ సీజన్ మరిచిపోని అనుభూతిని మిగిల్చింది. మేనేజ్‌మెంట్, సహాయక బృందం మద్దతుతో నేను ఈ స్థాయిలో రాణించగలిగాను. ఫలితంపై దృష్టి పెట్టకుండా ధోనీ ఇచ్చిన సలహాలతో ముందుకు సాగాను. ఎక్కడా ఒత్తిడికి లోనుకాకుండా ధోనీ లాగా ఉండేందుకు చాలా వరకు ప్రయత్నిస్తున్నా. ఎప్పటికైనా తిరిగి భారత జట్టుకు ఆడాలన్నదే నా కల' అని అన్నాడు.

# 5 బంతుల్లో 5 సిక్సర్లు.. ఆరో బంతి ఫుల్ టాస్.. ఏం జరిగిందో చూడండి.. వీడియో




లండన్: ఇంగ్లండ్‌లో జరుగుతున్న టీ20 బ్లాస్ట్ టోర్నీలో .. సర్రే బ్యాటర్ విల్ జాక్స్ దుమ్మురేపాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో గాయకారణంగా ఆ టోర్నీలో ఆడలేకపోయిన ఆ ఆర్సీబీ బ్యాటర్.. టీ20 బ్లాస్ట్‌లో మాత్రం చెలరేగిపోయాడు. మిడిల్‌సెక్స్ బౌలర్ లూక్ హోల్‌మాన్ బౌలింగ్‌లో వరుసగా అయిదు సిక్సర్లు కొట్టాడు. ఇన్నింగ్స్ 11వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. అయితే ఆరో బంతిని బౌలర్ ఫుల్‌టాస్‌గా వేశాడు.. ఆ బంతిని కూడా భారీ షాట్ కొట్టేందుకు ప్రయత్నించాడు విల్ జాక్స్. కానీ సింగిల్ రన్ మాత్రమే వచ్చింది. ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లు కొట్టిన యువరాజ్, గిబ్స్ రికార్డును అతను తృటిలో మిస్సయ్యాడు. ఆ హిట్టింగ్ వీడియో చూడండి..బ్యాటర్ విల్ జాక్స్‌ను ఆర్సీబీ 3.2 కోట్లు కొనుగోలు చేసింది. గత ఏడాది జరిగిన వేలంలో అతన్ని ఆర్సీబీ సొంతం చేసుకున్నది. అయితే మీర్పూర్‌లో బంగ్లాతో జరిగిన వన్డే సమయంలో అతను గాయపడ్డాడు. దీంతో ఐపీఎల్‌కు ఈసారి ఆడలేకపోయాడు. నిజానికి ఈ ఏడాది మూడు ఫార్మాట్లలో ఇంగ్లండ్ తరపున అరంగేట్రం చేశాడు. మిడిల్‌సెక్స్‌తో ఓవల్‌లో జరిగిన మ్యాచ్‌లో జాక్స్ 45 బంతుల్లో 96 రన్స్ చేశాడు. సర్రే విసిరిన 253 రన్స్ టార్గెట్‌ను మిడిల్‌సెక్స్ మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే అందుకున్నది.

# డబుల్ సెంచరీ సాధించినా నో ఛాన్స్!

## రాహుల్ వచ్చేంతవరకు అతడే బెటర్

టీమిండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్లు కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ గాయాల కారణంగా జట్టుకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వీరిద్దరూ లేని లోటు భారత జట్టులో స్పష్టంగా కన్పిస్తోంది.ప్రస్తుతం నేషనల్ క్రికెట్ అకాడమీలో పునరావసం పొందుతున్న వీరిద్దరూ.. ఈ ఏడాది జరగనున్న వన్డే ప్రపంచకప్‌తో తిరిగి మైదానంలో అడుగుపెట్టే అవకాశం ఉంది. అయితే వన్డే ప్రపంచకప్‌కు పంత్, రాహుల్ అందుబాటులోకి వచ్చినప్పటికీ.. యువ ఆటగాడు ఇషాన్ కిషన్‌ను బ్యాకప్ వికెట్ కీపర్‌గా ఎంపిక చేయాలని భారత మాజీ ఆటగాడు సంజయ్ మంజ్రేకర్ అభిప్రాయపడ్డాడు.అదే విధంగా ప్రపంచకప్‌కు ముందు భారత్ ఆడనున్న అన్నీ పరిమిత ఓవర్ల సిరీస్‌లో కిషన్‌కు అవకాశం ఇవ్వాలని అతడు సూచించాడు. కాగా కిషన్ ప్రస్తుతం పరిమిత ఓవర్ల క్రికెట్‌లో టీమిండియా బ్యాకప్ వికెట్ కీపర్‌గా ఉన్నాడు. త్వరలో వెస్టిండీస్‌తో జరగనున్న వన్డే, టీ20 సిరీస్‌లలో వికెట్ కీపర్‌గా కిషన్ బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. ఇటీవలే జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ఎంపికైనప్పటికి తుది జట్టులో మాత్రం చోటు దక్కలేదు. అతడి స్థానంలో శ్రీకర్ భరత్‌కు జట్టు మెనెజ్‌మెంట్ అవకాశం ఇచ్చింది. కానీ భరత్ మాత్రం తీవ్ర నిరాశ పరిచాడు.ఈ నేపథ్యంలో ఆకాష్ చోప్రా మాట్లాడుతూ.. "ఇషాన్ కిషన్ అద్భుతమైన లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటర్. అతడికి ఓపెనర్‌గా వచ్చి విధ్వంసం సృష్టించే సత్తా ఉంది. అదే విధంగా లోయార్డర్‌లో కూడా ఆడగలడు. అటువంటి ఆటగాడికి కచ్చితంగా అవకాశం ఇవ్వాలి. పాపం కిషన్.. డబుల్ సెంచరీ సాధించిన తర్వాత పెద్దగా అవకాశాలు రాలేదు.మిగితా ఆటగాళ్లు ఫిట్‌నెస్ సాధించేంతవరకు రెగ్యూలర్‌గా కిషన్‌తో ముందుకుపోవాలి. రాహుల్ సాధరణంగా వన్డేల్లో ఐదు లేదా ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తాడు. కిషన్‌ను కూడా ఆ స్థానంలో బ్యాటింగ్‌కు పంపాలి. రాహుల్ ఫిట్‌నెస్ సాధించేంతవరకు ఇషాన్ కిషన్ మంచి ఎంపిక అని" తన యూట్యూబ్ ఛానల్‌లో సంజయ్ మంజ్రేకర్ పేర్కొన్నాడు.






# బోల్డ్ సీన్స్ పై తమన్నా బోల్డ్ ఆన్సర్..!



మిల్కీ బ్యూటీ తమన్నా వరస అవకాశాల తో అదరగొడుతోంది. మొన్నటి వరకు సినిమాల తో అదర గొట్టిన ఆమె ఇప్పుడు వెబ్ సిరీస్ లతో ఆకట్టుకుంటోంది. రీసెంట్ గా జీ కర్దా అనే వెబ్ సిరీస్ తో తమన్నా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తమన్నా కోసం ఆ వెబ్ సిరీస్ చూసినవారు చాలా మంది షాకయ్యారు. ఎందుకంటే ఆమెను ఇప్పటి వరకు అంత బోల్డ్ గా చూసిందిలేదు. కేవలం డైలాగులు మాత్రమేకాదు రొమాంటిక్ బెడ్రూమ్ సీన్లలోనూ నటించింది. మెను అంత బోల్డ్ గా చూసి ఫ్యాన్స్ షాకౌతున్నారు. కానీ తమన్నా ఈ వెబ్ సిరీస్ లో చాలా అందంగా కనిపించడం విశేషం. అయితే అలాంటి సీన్లలో నటించడం అవసరమా అనే ప్రశ్న ఆమెకు ఇటీవల ఎదురవ్వగా చాలా బోల్డ్ గా సమాధానం ఇవ్వడం గమనార్హం. తాను పాత్ర కు తగినట్లుగా నటించానని తమన్నా చెప్పారు. ఆ పాత్ర డిమాండ్ చేసింది కాబట్టి తాను అలాంటి పాత్ర చేయాల్సి వచ్చిందన్నారు. ఒకవేళ అలాంటి సీన్స్ నచ్చకపోయినా కథ లో భాగంగా చూడాలి అంటూ ఆమె బోల్డ్ గా సమాధానం ఇచ్చి అందరికీ షాకిచ్చింది. ఈ జీ కర్దా వెబ్ సిరీస్ కి అరుణిమా శర్మ దర్శకత్వం వహించారు. ప్రస్తుతం అమేజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇదిలా ఉండగా త్వరలో తమన్నా నుంచి మరో వెబ్ సిరీస్ రానుంది. అదే లస్ట్ స్టోరీస్ 2. దీనిలో తమ్మూ బేబీ మరింత హాట్ కా కనిపించనుందని అంత కు మించిన బోల్డ్ సీన్స్ ఉంటాయని తెలుస్తోంది. ఈ వెబ్ సిరీస్ లో ఆమె తన బాయ్ ఫ్రెండ్ తోనే రొమాంటిక్ సీన్స్ చేసింది. నిజానికి అందు లో నటించిన తర్వాతే నటుడు విజయ్ వర్మతో ఆమె ప్రేమ లో పడటం విశేషం. వీరిద్దరూ ప్రస్తుతం రిలేషన్ లో ఉన్నారు. త్వరలోనే వీరు వారి బంధాన్ని నెక్ట్స లెవల్ కి తీసుకువెళ్లనున్నారని తెలుస్తోంది. కాగా ఈ వెబ్ సిరీస్ లో విజయ్ తో కలిసి నటించినప్పుడు తనకు తాను చాలా సేఫ్ గా ఫీలయ్యానని ఆ కారణం తోనే అతని తో ప్రేమ లో పడిపోయానని ఆమె చెప్పారు. ఇప్పటి వరకు చాలా మంది నటుల తో నటించినా అలాంటి ఫీలింగ్ ఎవరితో నూ కలగలేదని ఆ నమ్మకం విజయ్ ఇచ్చాడని ఆమె చెప్పారు.

# కాంతార 2 కోసం రిషబ్ ఏం చేస్తున్నాడో తెలుసా..!

గత సంవత్సరం ప్రేక్షకుల ముందుకు వచ్చిన కన్నడ మూవీ కాంతార ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కేజీఎఫ్ సినిమాను చూసిన ప్రేక్షకుల సంఖ్య కంటే కాంతార సినిమా ను చూసిన కన్నడ ప్రేక్షకుల సంఖ్య ఎక్కువ అంటూ కన్నడ మీడియా సంస్థలు కాంతార గురించి కథనాలు రాశాయి. చిన్న బడ్జెట్ సినిమాగా కేవలం కన్నడంలో మాత్రమే రూపొంది అక్కడే మొదట విడుదల అయ్యింది. తక్కువ సమయంలోనే వంద కోట్లకు పైగా వసూళ్లు నమోదు చేయడంతో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తెలుగు మరియు హిందీ ఇంకా ఇతర భాషల్లో డబ్ చేసి విడుదల చేయడం జరిగింది. కన్నడంతో పాటు అన్ని భాషల్లో కూడా కాంతార సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. ఆ సమయంలోనే కాంతార సినిమా కు మరో పార్ట్ ను చేయబోతున్నట్లుగా హీరోగా నటించి దర్శకత్వం వహించిన రిషబ్ శెట్టి ప్రకటించిన విషయం తెల్సిందే. రిషబ్ శెట్టి ప్రస్తుతం అదే పనిలో ఉన్నాడు. కాంతార సినిమాకు సీక్వెల్ అన్నట్లుగా కాకుండా ప్రీక్వెల్ గా కాంతార 2 రాబోతుంది. అంటే కాంతార లో చూపించిన కథకు ముందు జరిగిన కథ ను చూపించబోతున్నారు. కాంతార సినిమా ను లో బడ్జెట్ లో రూపొందించారు. కానీ కాంతార 2 ను భారీ బడ్జెట్ తో నిర్మించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇక ఈ సినిమా కోసం రిషబ్ శెట్టి గుర్రపు స్వారీ ని నేర్చుకుంటున్నట్లుగా తెలుస్తోంది. సినిమాలో ఉండే కొన్ని సన్నివేశాల కోసం ప్రత్యేకంగా రెడీ అవుతున్నట్లు సమాచారం అందుతోంది. కన్నడ ప్రేక్షకులతో పాటు పాన్ ఇండియా ప్రేక్షకులు కాంతార 2 కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న విషయం తెల్సిందే.



# బిగ్గెస్ట్ మల్టీస్టారర్ గా వార్ 2..!



2019లో వచ్చిన బాలీవుడ్ భారీ యాక్షన్ సినిమా వార్ సినిమాకు సీక్వల్ ప్లానింగ్ లో ఉన్నారు యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మాణ సంస్థ. వార్ సినిమాను సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్ట్ చేయగా వార్ 2 ని బ్రహ్మాస్త్ర డైరెక్టర్ అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తారని తెలుస్తుంది. వార్ సినిమాలో హృతిక్ రోష టైగర్ ష్రాఫ్ నటించగా వార్ 2 కోసం హృతిక్ తో పాటుగా యంగ్ టైగర్ ఎన్.టి.ఆర్ స్క్రీన్ షేర్ చేసుకుంటున్నాడు. 2024 మార్చి నుంచి ఈ సినిమా సెట్స్ మీదకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. యుద్ధభూమిలో పోరాడేందుకు సిద్ధమంటూ హృతిక్ ఎన్.టి.ఆర్ ఇద్దరు వార్ 2 గురించి ట్విట్టర్ సంభాషణలు అందరిని సర్ ప్రైజ్ చేశాయి. ఈ సినిమా కోసం ఎన్.టి.ఆర్ భారీ రెమ్యునరేషన్ తీసుకుంటున్నాడని తెలుస్తుంది. ఇదిలా ఉంటే వార్ 2 లో హృతిక్ రోషన్ ఎన్.టి.ఆర్ మాత్రమే కాదు మరికొంతమంది బాలీవుడ్ స్టార్స్ నటిస్తారని తెలుస్తుంది. తెలుస్తున్న సమాచారం ప్రకారం వార్ 2లో బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ కూడా క్యామియో రోల్ చేస్తారని టాక్. ఆయనతో పాటుగా జాన్ అబ్రహం కూడా సినిమాలో ఒక ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తారని తెలుస్తుంది. మొత్తానికి వార్ 2 ని బాలీవుడ్ బిగ్గెస్ట్ మల్టీస్టారర్ గా తెరకెక్కించాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఎన్.టి.ఆర్ ఉన్నాడు అంటే వార్ 2 కి సౌత్ సైడ్ మార్కెట్ భారీగా జరిగినట్టే. ముఖ్యంగా తెలుగులో అయితే వార్ 2 కి ఓ రేంజ్ లో బిజినెస్ జరిగే అవకాశం ఉంటుంది. ఇక ఈ సినిమాలో ఇప్పటికే కియరా అద్వాని ఒక హీరోయిన్ గా నటిస్తుండగా సినిమాలో మరో హీరోయిన్ కూడా ఉంటుందని తెలుస్తుంది. ఇంతకీ వార్ 2లో హీరో ఎవరు విలన్ ఎవరు అన్న ఆసక్తికరమైన చర్చ సోషల్ మీడియాలో జరుగుతోంది. అయాన్ ముఖర్జీ ఎన్.టి.ఆర్ ని నెక్ట్స్ లెవెల్ లో చూపించబోతున్నారని అంటున్నారు. ఎన్.టి.ఆర్ కి వార్ 2 బాలీవుడ్ లో తన స్టామినా ఏంటో చూపించేలా ఉంటుందని చెబుతున్నారు. ఆల్రెడీ కొరటాల శివ దేవర తో పాన్ ఇండియా అటెంప్ట్ చేస్తున్న ఎన్.టి.ఆర్ ఆ సినిమాతో మరోసారి నేషనల్ లెవెల్ లో తన సత్తా చాటనున్నాడు. ఎన్.టి.ఆర్ సరసన జాన్వి కపూర్ నటిస్తున్న దేవర సినిమాలో సైఫ్ అలీ ఖాన్ విలన్ గా నటిస్తున్నారు. ఎన్.టి.ఆర్ ఫ్యాన్స్ కి మాస్ ఫీస్ట్ అందించే ఎపిసోడ్స్ తో కొరటాల శివ దేవరని ఒక రేంజ్ ప్లానింగ్ తో తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది.

# శ్రీ విష్ణు 'సామజవరగమన' సెన్సార్ రిపోర్ట్!



చిన్న చిన్న క్యారెక్టర్ లు వేస్తూ హీరో స్థాయికి ఎదిగి కథలనే ఆధారంగా సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో శ్రీ విష్ణు. మెంటల్ మదిలో బ్రోచేవారెవరురా లాంటి సినిమాల ద్వారా మంచి సక్సెస్ తో పాటు గుర్తింపు కూడా సంపాదించాడు. ఫలితం ఎలా ఉన్నా కంటెంట్ ఉన్న కథలను ఎంచుకోవడంలో ఎప్పుడూ ముందు వరుసలో ఉంటాడు. జయాపజాయలతో సంబంధంలేకుండా ప్రేక్షకులకు కొత్త తరహా కథలను పరిచయం చేస్తుంటాడు. కెరీర్ మొదటి నుంచి శ్రీవిష్ణు విభిన్న జానర్లలో ఎక్స్ పరిమంట్ సినిమాలను చేస్తూ ప్రేక్షకులలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. చివరగా శ్రీవిష్ణు అల్లూరి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కానీ ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేదు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న తాజా చిత్రం సామజవరగమన. పేరుకు తగ్గట్లే ఈ సినిమా ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని వివాహ భోజనంబు ఫేం రామ్ అబ్బ రాజు డైరెక్ట్ చేస్తున్నాడు. ఇప్పటికే మేకర్స్ లాంఛ్ చేసిన సామజవరగమన గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది. ఈ సినిమా నుంచి విడుదల అయిన పోస్టర్స్ సాంగ్స్ కు మంచి ఆదరణ దక్కింది. ఇక ఈ సినిమాను జూన్ 29వ తేదీన థియేటర్లలో గ్రాండ్ గా విడుదల చేయనున్నారు. ఇక అదే రోజున నిఖిల్ పాన్ ఇండియా మూవీ స్పై థియేటర్లకు రానుంది. ఈ సినిమాతో శ్రీవిష్ణు సినిమా పోటీ పడనుంది. తాజాగా ఈ సినిమా నుంచి సెన్సార్ అప్ డేట్ అందించారు మేకర్స్. ఈ చిత్రాన్ని వీక్షించిన సీబీఎఫ్సీ ప్యానెల్ క్లీన్ యూ సర్టిఫికెట్ ను జారీ చేసింది. అంటే ఫ్యామిలీ మొత్తం కలిసి చూడొచ్చన్నమాట. ఇక ఈ మూవీలో బిగిల్ ఫేం తమిళ నటి రెబా మోనికా జాన్ ఫీ మేల్ లీడ్ రోల్ లో నటిస్తోంది. సామజవరగమనలో వెన్నెల కిశోర్ నరేశ్ శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్ టైన్ మెంట్స్ తో కలిసి హాస్య మూవీస్ బ్యానర్ పై రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. చూ?డాలి ఇక ఈ సినిమా అయినా శ్రీవిష్ణుకు కమర్షియల్ హిట్టును అందిస్తుందో లేదో.

# బాలీవుడ్ నుండి టాలీవుడ్ వరకు ఆ విషయంలో అందరూ ప్రభాస్ ఫ్యాన్స్

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ అంటే సాధారణ ప్రేక్షకులకు మాత్రమే కాకుండా చాలా మంది సెలబ్రెటీలకు కూడా ప్రత్యేకమైన అభిమానం ఉంటుంది. ఒక స్టార్ గా.. పాన్ ఇండియా సూపర్ స్టార్ గా ఎప్పుడు కూడా ప్రభాస్ గర్వం ప్రదర్శించడు. చిన్న నటుడి వద్ద కూడా వినయంగా మాట్లాడటం.. గౌరవంగా పలకరించడం కేవలం ప్రభాస్ కి మాత్రమే సాధ్యం. ప్రభాస్ తో వర్క్ చేసిన వారు అంతా కూడా ఏదో ఒక సమయంలో కచ్చితంగా ఆయన బాహుబలి విందును టేస్ట్ చేయాల్సిందే. సాధారణంగా అయితే ప్రభాస్ సినిమా షూటింగ్ జరుగుతున్నన్ని రోజులు కూడా యూనిట్ లో దాదాపుగా సగం మందికి కూడా ఆయన ఇంటి నుండి ఫుడ్ వస్తూనే ఉంటుంది. బాలీవుడ్ నుండి టాలీవుడ్ వరకు ఎంతో మంది స్టార్స్ మరియు ప్రముఖులు కూడా ప్రభాస్ విందును ఆస్వాదించి సోషల్ మీడియాలో ఆ ఫోటోలు షేర్ చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఈ మధ్య కాలంలో పాన్ ఇండియా సినిమాలను వరుసగా ప్రభాస్ చేస్తూ ఉన్నాడు.. ఆ సినిమాల్లో నటిస్తున్న హీరోయిన్స్ మరియు దర్శకులు ఇతర టెక్నీషియన్స్ అంతా



కూడా ప్రభాస్ విందుని ఆస్వాదిస్తూనే ఉన్నారు. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్.. దీపికా పదుకునే.. దిశా పటానీ.. కృతి సనన్.. శ్రద్ధ కపూర్ ఇంకా పలువురు కూడా ప్రభాస్ విందును ఆస్వాదించాం అంటూ సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేసి నెటిజన్స్ ని ఊరించారు. ప్రభాస్ ఫుడ్ మెనూలో కనీసం పది నుండి పదిహేను వంటకాలు కచ్చితంగా ఉంటాయి. ఆయన ఇచ్చిన విందు లో ఏ వంటకం తో తినాలో అర్థం కాక ఉంటుందట. ప్రతి ఒక్కటి కూడా రుచిగా ఉండి.. అన్ని తినాలి అన్నట్లుగా ఉంటుందని అంటారు. ప్రభాస్ మంచి మనసు మాదిరిగా ఇచ్చే విందు కూడా అంతే బాగుంటుంది అంటూ ఆయన విందు స్వీకరించిన వారు అంటూ ఉంటారు.



# సూపర్ స్టార్ బుట్టబొమ్మ స్టెప్ వైరల్



తమిళ సూపర్ స్టార్ విజయ్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో తెలుగు నెటిజన్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ వీడియో లో విజయ్ తెలుగు స్టార్ హీరో అల్లు అర్జున్ హీరోగా నటించిన అల వైకుంఠపురంలో సినిమాలోని బుట్ట బొమ్మ పాటకు స్టెప్స్ వేశాడు. అది కూడా పూజా హెగ్డే తో కలిసి అల వైకుంఠపురంలోని బుట్టబొమ్మ పాటకు విజయ్ స్టెప్స్ వేశాడు. ఈ వీడియో పాతదే అయినా కూడా ఇప్పుడు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. చాలా రోజుల క్రితం వీడియో గా తెలుస్తోంది. పూజా హెగ్డే బుట్టబొమ్మ పాటకు డాన్స్ చేసిన విషయం తెల్సిందే. పొట్టి డ్రెస్ లో అల్లు అర్జున్ తో కలిసి పూజా హెగ్డే చేసిన డాన్స్ కు ప్రతి ఒక్కరు కూడా ఫిదా అయ్యారు. బుట్టబొమ్మ పాటను అంతర్జాతీయ స్థాయి సెలబ్రిటీలు కూడా రీల్స్ మరియు షార్ట్ వీడియోల రూపంలో అనుకరించిన విషయం తెల్సిందే. బుట్టబొమ్మ స్టెప్ అంతర్జాతీయ స్థాయి లో వైరల్ అయ్యింది. అప్పట్లో బుట్ట బొమ్మ పాట కు విపరీతమైన వీడియోలు వచ్చేవి. ఇప్పుడు విజయ్ డాన్స్ వీడియో వచ్చి వైరల్ అవుతోంది. బుట్టబొమ్మ పాట వచ్చి చాలా కాలం అయ్యింది. అయినా కూడా ఇప్పుడు విజయ్ డాన్స్ చేసిన వీడియో బయటకు రావడంతో ఒక్కసారిగా బుట్ట బొమ్మ పాట మళ్లీ వార్తల్లో నిలిచింది. ఓ రేంజ్ లో బుట్టబొమ్మ పాటకు రెస్పాన్స్ వచ్చింది. విజయ్ డాన్స్ చేయడం వల్ల పాట స్థాయి మరింతగా పెరిగిందని నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# గర్ల్స్ మహేష్ ని టచ్ చేస్తే ఎలా ఫీలవుతురా తెలుసా?

సూపర్ స్టార్ మహేష్ క్రేజ్ గురించి చెప్పేదేముంది. కోట్లాది మంది అభిమానుల హీరో. అందులోనూ గర్ల్స్ లో విపరీతమైన క్రేజ్ ఉన్న నటుడు. ఆయన బ్యూటీకి పడిపోయిన గర్ల్స్ ఎంతో మంది. అన్నం తింటున్నాడా? అందం తింటున్నాడా? అంటూ అమ్మాయిలంతా అసూయ పడుతూనే ఉంటారు. మిల్క్ బోయ్ అని ఆయన్ని ఊరకనే అంటారా? పాల నురుగుల అందాన్ని మంచిన నటుడంటూ మహేష్ ని ముందు పెట్టుకుని పొగిడేసిన భామలెంతో మంది. మహేష్ బ్యూటీకి హీరోయిన్లే ఫిదా అవుతుంటారు. ఒక్క ఛాన్స్ ప్లీజ్ అంటూ క్యూలో ఉన్న హీరోయిన్లు ఎంతో మంది. ఇలా మహేష్ గురించి అమ్మాయిలంతా ఫీలవుతుంటారు. ఇది చూసి మహేష్ ఎన్నోసార్లు సిగ్గు పడ్డారు. ఆ సమయంలో అమ్మాయిల ముఖాల్లోకి నేరుగా చూడలేక పక్కకు..కిందకు తల దించి ఎన్నోసార్లు తనలో తాను నవ్వేసుకున్నారు. తన మనసు సైతం ఎన్నోసార్లు ఉప్పొంగింది. మరి అందమైన అమ్మాయిల గురించి మహేష్ లోలోపల ఏమనుకుంటున్నారో? ఎవరికైనా తెలుసా? ఈ విషయం ఆయన ఎప్పుడైనా చెప్పారా? అంటే చెప్పారనే అనొచ్చు. ఆయన కెరీర్ లో ఎదురైన ఓ బెస్ట్ మూవ్ మెంట్ ఇలా పంచుకున్నారు. ఓ అమ్మాయి ప్రత్యేకంగా మహేష్ ని తాకొచ్చా? అని అడిగిందిట. దానికి మహేష్ యస్ తప్పకుండా అంటూ బధులివ్వడంతో? ఆ అమ్మాయి మహేష్ చేతిని వేలితో టచ్ చేసిందిట.

## ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థుల ఈవెంట్స్ ను తక్షణమే నిర్వహించాలి-డివైఎఫ్ఐ




కర్నూలు, జూన్ 23విభారె న్యూస్ :కర్నూల్ నగరంలోని స్థానిక సుందరయ్య భవన్ నందు జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర అధ్యక్షతన డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ నాలుగు నెలలు గడిచిపోయిన ఇప్పటిదాకా ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు ఈవెంట్స్ నిర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖాళీ పోస్టుల భర్తీ కోసం ముఖ్యంగా డీఎస్సీ గ్రూప్-2 సచివాలయ లు పోస్టులకు తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సం రలు తరబడి నోటిఫికేషన్ల కోసం ఎదురు చూడడం వచ్చిన పోలీస్ నోటిఫికేషన్ ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించి 5 నెలలు అయినా ఇప్పటిదాకా దేహ దారుఢ్య పరీక్షలో నిర్వహించకుండా ఉండడం అంటే నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.36 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను తీవ్రమైన నిరాశకు గురి చేశాడని ఆరోపించాడు. ఇది చాలదా అన్నట్లు ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62సం పెంచి రాష్ట్రంలో యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను మరింత దూరం చేశాడని ఆరోపించాడు. తక్షణమే ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు ఈవెంట్స్ కండక్ట్ చేయకపోతే జులై మూడవ తేదీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు. అలాగే సచివాలయ వ్యవస్థలో పశు సంవర్ధక శాఖలో క్లస్టర్ విధానాన్ని తీసుకువచ్చి ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నా వాళ్లకు నిరాశ మిగిలిచారని తెలిపారు. తక్షణమే క్లస్టర్ విధానాన్ని రద్దు చేసి యధావిధిగా పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ గ్రూప్ టు ఇతర ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగులు తగిన బుద్ధి చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్, జిల్లా సహాయ కార్యదర్శులు హుస్సేన్ భాష మైనుద్దీన్ నాయకులు ప్రకాష్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## మంగళవారంతో వారాహి నవరాత్రుల పూజా కార్యక్రమాలు ముగుస్తాయి.

కర్నూలు జూన్ 23 విభారె న్యూస్.ఆషాడ శుద్ధ నవమి వారాహీ నవరాత్రుల ముగింపు సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో 27.06.2023 మంగళవారం సాయంత్రం 5.30 గంలకు నవగ్రహ, గణపతి,మూలమంత్ర సహిత,అంగ, ప్రత్యంగ, ఉపాంగ దేవతా మూలమంత్ర,సహిత వారాహీ మూలమంత్ర సహిత మహా వారాహీ సహస్ర నామ హోమం జరుగును. శ్రీ లలితా మహా త్రిపుర సుందరి దేవి యొక్క సర్వ సైన్యాధ్యక్షురాలు శ్రీ వారాహీ దేవి సప్త మాత్రుకలలో పంచమిగా, మరియూ వార్తాళీ దండనాధ నామలతో అమ్మను అర్చిస్తాము. ఈ ఆషాడమాస వారాహి నవరాత్రులలో (గుప్త నవరాత్రులలో)అమ్మవారి అనుష్ఠానము, పూజ, హోమములు విశేష ఫలితము ఇవ్వగలవు. ముఖ్యంగా అమ్మవారి హోమం చేసుకొనుట వలన సమస్తమై శత్రు,రుణ, రోగ బాధలు. తొలగుతాయి. అమ్మవారి రథంలో ధన్వంతరీ, అశ్వినీ దేవతలు కొలువై ఉంటారు. అందువలన ఎటువంటి అనారోగ్య సమస్యలైనా అమ్మవారి దయవలన తొలగి. ఆయురారోగ్య ఐశ్వర్య వంతులు అవుతారు. కోర్టు సమస్యలు, కుటుంబ సమస్యలు, భూవివాదములు తొలగి, జీవితంలో ఎదురైయ్యే సమస్తమైన కష్ట, నష్టాలు దూరమైతాయి అమ్మవారి జప పూజ హోమములు చేసుకొనుట ద్వారా అమ్మవారి రక్షణ శక్తి లభిస్తుంది.హోమం ప్రధానంగా 4000/- సంకల్పం 116/- సంప్రదించవలసిన నెం డి.లక్ష్మీనరసింహ శర్మ.8008774086. దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.

## ప్రయాణికులకు రానుపోను చార్జీలలో రాయితీ కల్పించిన ఏపీఎస్ఆర్టీసీ.

కర్నూలు జూన్ 23 విభారె న్యూస్.ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా విభాగం, ప్రయాణీకుల స్నేహపూర్వక పథకాలలో భాగంగా, ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టడం జరిగింది. ముందస్తు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణీకులకు గతంలో తిరుగు ప్రయాణ టిక్కెట్ల ఖరీదులో, ఏపీఎస్ఆర్టీసీ ఆన్ లైన్ పోర్టల్ లో 10%, గ్రూపు బుకింగ్, ఈ- వాలెట్ బుకింగ్ లో 5% తగ్గింపు ఇస్తున్న విషయం విదితమే.దూరప్రాంత ప్రయాణీకులకు మరింత మేలు చేకూర్చేలా, రాను, పోను టిక్కెట్లు తీసుకున్న ప్రయాణీకులకు, తిరుగు ప్రయాణ చార్జిలో మాత్రమే కాకుండా, మొత్తం టిక్కెట్టు అనగా రాను, పోను చార్జిలో (బేస్ ఫేర్) 10% తగ్గింపు ఇవ్వడం జరుగుతుందని కేంద్ర కార్యాలయం నుండి ఆదేశాలు వచ్చాయి. రిజర్వేషన్ సదుపాయం కలిగిన ప్రతి ఏ.సి., నాన్-ఏ.సి. సర్వీసుకు ఈ సదుపాయం వర్తిస్తుంది.ప్రయాణీకులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవలసిందిగా జిల్లా ప్రజా రవాణా అధికారి టేకి వెంకటరామం కోరారు.

## ఏఐఎస్ఎఫ్ రాయలసీమ విద్యా వైజ్ఞానిక రాజకీయ సైదాంతిగా శిక్షణ తరగతులను జయప్రదం చేయండి ఏఐఎస్ఎఫ్



కర్నూలు, జూన్ 23విభారె న్యూస్ : అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ కర్నూలు నంద్యాల అనంతపురం సత్యసాయి జిల్లాల విద్య వైజ్ఞానిక రాజకీయ సైదాంతిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కర్నూలు నగరంలో ఉన్న జూనియర్ కళాశాలలో శిక్షణ తరగతుల కరపత్రాలను విడుదల చేయడం జరిగినది ఈ సందర్భాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న నగర కార్యదర్శి జి ముని స్వాములు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో విద్యని నాశనం చేయటానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయని ఆ కరుణాన్ని ఉద్దేశించే జాతీయ విద్యా విధానం పేరుతోటి విద్యనం నాశనం చేయటానికి ముందు నుంచి బిజెపి ప్రభుత్వం విద్యార్థుల్లో కూడా మతసిచ్చిన రేపడానికి డార్విన్ సిద్ధాంతాలని భగత్ సింగ్ అల్లూరి జీవిత చరిత్రలను కూడా తొలగిస్తూ మతోన్మాద ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగినటువంటి మత పిచ్చి స్వామిజీల చరిత్రలను దొంగ బాబాల చరిత్రలను చేరుస్తూ పాఠ్యపుస్తకాలను పూర్తిగా న్యాసనం చేయడానికి కంకణం కట్టుకున్న ఉన్నాయని అందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకుని రావడం జరిగిందని ఈ నూతన జాతీయ విద్యా విధానాన్ని చాలా రాష్ట్రాలు వ్యతిరేకించిన ఏపీ మాత్రం ఆయనకు ఉన్నటువంటి కేసుల భయంతోటి ఒప్పుకొని అందులో భాగంగానే ఒకటి నుంచి మూడు వరకు ఉన్నటువంటి అన్ని పాఠశాలలను మూసివేయడం జరిగిందని చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మా పాఠశాలలు మాకు కావాలి అంటూ విద్యార్థులు రోడ్డులెక్కినటువంటి పరిస్థితి రాష్ట్రంలోనే తలెత్తిందని అంతరితో ఆగకుండా విద్యను పూర్తిగా నాశనం చేయడానికి నిరుద్యోగాన్ని పెంచి పోషించడానికి నిరక్షరాస్యతను పెంచి పోషించడానికి రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకునిందని ఇటువంటి తరుణంలో విద్యార్థులు జాగ్రత్తగా మేలుకోవాల్సిన అవసరం ఉందని విద్య మీద జరుగుతున్నటువంటి దాడిని విద్యార్థులు ఎదురించి నిలబడాల్సిన అవసరం ఉందని వాటితో పాటు ప్రస్తుత రాజకీయాలలో విద్యార్థులు యువతుల పాత్ర కోసం కూడా విద్యార్థులకు కంకణం కట్టుకోవాలని మూఢనమ్మకాలు తదితర వాటికి దూరంగా ఉండే విధంగా విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి విద్యార్థుల్లో ధైర్యాన్ని తీసుకురావడానికి నిర్వహిస్తున్నటువంటి రాయలసీమ స్థాయి ఏఐఎస్ఎఫ్ శిక్షణ తరగతులు వచ్చే నెల3.4.5 తేదీలలో మంత్రాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఈ శిక్షణా తరగతులకు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినిలు లీడర్లు ఝాన్సీ పుష్పలత రమేష్ పురుషోత్తం వంశీ స్వరూప్ గిరి ప్రసాద్ విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు.

## విద్యాలయాల? కిరాణం దుకాణాలా?



ఓర్వకల్, జూన్ 23విభారె న్యూస్ :ఓర్వకల్లు మండలం కేంద్రంలో ఉన్నటువంటి బాలభారతి స్కూల్ దగ్గర విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో అధిక ఫీజులు విషయం లో బాగంగా ధర్నా నిర్వహించడం జరిగింది.×అనంతరం ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి రమేష్.రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్ర నాథ్.ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమణ కుమార్.లు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలంలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పాఠశాలలో ఆవరణంలోనే దుకాణాలు పెట్టి స్కూల్ టై, బెల్ట్, షూ, యూనిఫార్మ్,పుస్తకాలను అమ్ముతున్నారని వారు తెలిపారు.అంతేకాకుండా కేవలం కొన్ని పాఠశాలల యాజమాన్యాలు డబ్బు సంపాదన ధ్యేయంగా పాఠశాలలను నిర్వహిస్తున్నారని అటువంటి పాఠశాల పైన ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను వారు డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారు అని విద్యాశాఖ అధికారులను విద్యార్థి.యువజన సంఘం నేతలు ప్రశ్నించారు. అంతేకాకుండా మరికొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు రేకుల షెడ్లలో తరగతులు నిర్వహిస్తూ, ఉన్నవి లేనట్టు లేని ఉన్నట్టు కరపత్రాలు ముద్రించి అక్రమంగా అడ్మిషన్ చేసుకొని విద్యార్థులను విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేస్తున్న కూడా ఆ రేకుల షెడ్డులలో పాఠశాల నిర్వహిస్తున్న

**డబ్బు సంపాదనే లక్ష్యంగా నడుస్తున్న పాఠశాలల యాజమాన్యలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**నిబంధనలు ఉల్లంగన- డిపెండింగ్ పాఠశాలల్లోనే పుస్తకాల, ఇతర సామాగ్రి విక్రయం**

**షూ, టై, బెల్ట్, యూనిఫామ్, పుస్తకాలు మాదగ్గర కొనకపోతే మీకు సీట్లు ఇవ్వం**

**-అంటూ బెదిరింపులకు దిగుతున్న ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు**

**ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగిస్తు నిలువు దోపిడీ చేస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి**



పాఠశాలల యాజమాన్యాలు కూడా ఈరోజు బుక్స్ ఫీజుల పేరుతో, వివిధ రకాల ఫీజుల పేరుతో అధికంగా ఫీజులు వసూలు చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున విద్యాశాఖ అధికారులు స్పందించి విచ్చలవిడిగా ఫీజులు దోపిడీలకు పాల్పడుతూ,దుకాణాలు పెట్టి పాఠశాలలో అన్ని వస్తువులు అమ్ముతూ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పైన ఆకస్మిక తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని వారు మండల విద్యాశాఖ అధికారి సునంద కోరారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో డి ఈ వో కార్యాలయం ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిఎస్ యు జిల్లా అధ్యక్షుడు శరత్ . బాలక్రిష్ణ నాయక్. అస్లాం బాషా.అనిల్ లు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రములో షాపుల తనిఖీలు



నంద్యాల మా ప్రతినిధి జూన్ 23 విభారె న్యూస్ :-. మహానంది క్షేత్ర పరిధిలో సిగరెట్ ,గుట్కా ,పాన్ మసాలాలు స్వాధీనం చేసుకున్నట్లు మహానంది దేవస్థానం ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది క్షేత్రం చుట్టూ ఉన్న షాపుల్లో తనిఖీలు నిర్వహించగా సిగరెట్, గుట్కా, పాన్ మసాలాలు లభ్యమైనట్లు తెలిపారు. పాలకమండలి సభ్యులు జి మల్లికార్జున సమక్షంలో వీటిని స్వాధీనం చేసుకున్నామని ఇలాంటివి విక్రయిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకోవడమే కాక జరిమానాలు విధించడంతోపాటు వారి షాపులు కూడా రద్దు పరుస్తామన్నారు. ప్రస్తుతం మొదటిసారి హెచ్చరించి వదిలేశామని మరోసారి ఇలాగే జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు . ఇలాంటివి క్రయవిక్రయాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డీఎస్పీని కోరినట్లు తెలిపారు. శనివారం ఉదయం మహానంది దేవస్థానం కార్యాలయం నందు షాపులు మరియు హోటల్ యజమానులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎంఆర్పి రేట్లకే తినుబండారాలు విక్రయించాలని లేదంటే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు . హోటళ్ల నిర్వాహకులు ఆరోగ్య భద్రత విభాగం నుండి తప్పనిసరిగా లైసెన్స్ పొంది ఉండాలన్నారు. పాలిథిన్ కవర్ల విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. తినుబండాల కు సంబంధించి సూచిక బోర్డులు, రేట్ల వివరాలు ఉండేలా ఆదేశించినట్టు తెలిపారు. క్షేత్రంలోని ఓ హోటల్ వద్ద కళ్యాణ మండపాలు వసతి గృహాలు ప్రైవేటు వ్యక్తులు బుకింగ్ చేసుకుంటున్నారని తమ దృష్టికి వచ్చిందని అలా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించినట్లు తెలిపారు ఈ దాడుల్లో ఆలయ సూపరింటెంట్ వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడి. సీపీఎం.





కర్నూలు, జూన్ 23విభారె న్యూస్ : కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనేక కాలనీలలో సమస్యలు తీష్ట వేశాయని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ముందు న్యూ సిటీ కార్యదర్శి టీ.రాముడు అధ్యక్షతన ముట్టడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నుద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్, సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం. రాజశేఖర్ మాట్లాడుతూ ఎక్కడి సమస్య లు అక్కడే పేర్కొని ఉన్నాయని వాటిని పరిష్కరించే విషయంలో కార్పొరేషన్ అధికారులు గానీ ఎమ్మెల్యే ఎంపీలు గాని చొరవ చూపడం లేదని విమర్శించారు కర్నూలు నగరంలో రోడ్లపై చెత్తాచెదారం పేరుకపోయి ఉందని తగినంత సిబ్బంది లేక రోడ్లు శుభ్రం చేయక మురికి కాలువలు సిల్ట్ తీయక చిన్నపాటి వర్షం వచ్చిన రోడ్లపైకి, ఇళ్లలోకి మురుగునీరు చేరి ప్రజలు అనారోగ్య ల బారిన పడుతున్నారని, దీనికి కారకులు పాలకులు,రాష్ట్ర ప్రభుత్వమేనని అన్నారు,ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు కష్టాలలో ఉంటే మున్సిపల్ కార్పొరేషన్ వారు చెత్త పన్ను, ఆస్తి విలువపై పన్ను ,మంచినీటి పన్ను, ఇలా పన్నుల భారంతో ప్రజలను పీకలలోకతు కష్టాలలోకి నెట్టివేస్తున్నారని గుర్తు చేశారు. జొహరాపురం షద్రక్ కాలనీలో గత 12 సంవత్సరాలుగా, హైదర్ ఖాన్ నగర్ లో 20 సంవత్సరాలుగా పేదలు గుడిసెలు వేసుకొని నివాసముంటున్నప్పటికీ వారికి మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు గాని పట్టి పట్టనట్టు వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు. 17వ వార్డులోని లక్ష్మీ గార్డెన్ కొట్టాలు ,అదేవిధంగాఉంది,43 వవార్డు పంప్ హౌస్ కి ఎదురుగా ఉన్న గూడెం పేద ప్రజలకు ఉన్న సామూహిక మరుగుదొడ్లు పాడయో పోయిన పట్టించుకోవడంలేదు అన్నారు కల్లూరు కాలనీలలో రోజుమంచినీళ్ళు వచ్చేపరిసిథితి లేదు వారానికిఒకసారి నీళ్లు వస్తున్నాయి రోజునీళ్లు ఇవ్వలనిడిమ్యాండ్ చేశారు ముజఫర్ నగర్ కమ్యూనిటీహాల్ సమస్యను పరిష్కరించాలని,సుద్దవాగుసమస్యను పరిష్కరించాలని లేదంటే మరోకసారి ముట్టడి చేయవలసి వస్తుందని హెచ్చరించారు ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు సియచ్,సాయిబాబా. ఆర్,నరసిహులు,కె,సుదాకరప్ప, విజయ్,డి,అబ్దుల్ దేశాయ్,యస్, యండి.షరీఫ్,కే.రామక్రీష్ణ,యస్,ఏగ్ బాల్,కే.ప్రభాకర్,మహ్మద్ రఫీ,యం,భాస్కర్.యస్,లాల్ మహమ్మద్ ,వి.శంకర్,జనార్ధన్, అనంద్,ఓబులమ్మ,లక్ష్మీ,ధనలక్ష్మీ తదితరులు పాల్గోన్నారు.

## ఆదివారం భాను సప్తమి వేడుకలు.

కర్నూలు జూన్ 23 విభారె న్యూస్.శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం నందు విశేషముగా స్వయంగా భక్తాదులు పాల్గొని చేసుకునే విధంగా సూర్య భగవానునిపూజలు సూర్య అభిషేకాలు అరుణ హోమాలు నిర్వహించడం జరుగుతుంది.భాను సప్తమి విశిష్టత 25 జూన్ ఆదివారం రోజు సప్తమి తిథి రావడం వలన దీనిని భాను సప్తమి అంటారు.ఇది చాలా గొప్ప యోగం.సాధారణంగా ఆదివారం రోజు అనేక నియమాలు పాటించాలని ధర్మశాస్త్రం చెబుతోంది. నవగ్రహాలకు అధిపతి సూర్యభగవానుడు. ఆయన అనుగ్రహం ఉంటే మనకు అసాధ్యమైనది అంటూ ఏదీ ఉండదు. సుర్యారాధనతో విద్యా, వ్యాపారాభివృద్ధి, వంశ వృద్ధి,జరుగుతుంది.నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది. అవివాహితులకు వివాహమవుతుంది. సంతానం కలుగుతుంది. మనఃశ్శాంతి లభిస్తుంది.ఆరోగ్యం సిద్ధిస్తుంది.సూర్యారాధనతో లభించనిది అంటూ ఏదీ ఉండదు.ఈ భానుసప్తమి అనేది సూర్యునికి సంబంధించిన ఒక పర్వదినమున లాంటిది, గొప్ప యోగము.ఈ రోజు చేసే స్నానం,దానము, జపము, హోమము లక్ష రెట్ల ఫలితాన్ని ఇస్తుందని శాస్త్ర వచనం.పూజా సమయములు అభిషేకం ఉదయం 6నుండి9వరకు అరుణ హోమం ఉదయం 10:30 గం లకు ప్రారంభం వివరములకు సంప్రదించగలరు. 8668087703పూజా రుసుములు.భాను సప్తమి అభిషేకం -300అరుణ హోమం -3500భాను సప్తమి సంకల్పం 200.8896123777.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**